నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 5, ఆగష్టు 2023 16 పేజీలు




## 6న దక్షిణ మధ్యరైల్వే పరిధిలోని 50 స్టేషన్‌ల పునరావృద్ధికి ప్రధానమంత్రి శంకుస్థాపన






16 లో..

### పారిశుధ్య కార్మికుల
# ముందస్తు అరెస్టులు

- 30వ రోజుకు చేరిన సమ్మె
- గ్రామాల్లో ముందుకు సాగని పారిశుధ్య పనులు
- ప్రభుత్వం చర్చలు జరపాలంటున్న రాజకీయ పక్షాలు





**నడిగూడెం, ప్రభాతవార్త :** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 30వ రోజుకు చేరింది. పాలకుర్తిలో రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు క్యాంపు ఆఫీస్‌ను ముట్టడి చేసేందుకు గ్రామ పంచాయితీ కార్మికులు, ఉద్యోగుల జెఏసి పిలుపు నివ్వడంతో శుక్రవారం ముందస్తుగా పారిశుద్య కార్మికులను అరెస్టు చేశారు. అదే విధంగా శాసనసభ సమావేశాలు జరుగుతున్న నేపధ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. సూర్యాపేట జిల్లా నుండి పారిశుద్య కార్మికులు వెళ్లకుండా నివారణ చర్యల్లో భాగంగా పోలీసులు ఉదయాన్నే వారిని అరెస్టు చేసి కొంత సేపు స్టేషన్‌లో ఉంచి వ్యక్తిగత పూచీకత్తుపై

2 లో..

### వెంచర్ నిర్వాహకులకు
# నోటీసులు జారీ



ఎట్టకేలకు వెలసిన నిషేధ ఆజ్ఞ బోర్డులు

**గుండాల, ప్రభాతవార్త :** ఫామ్ ల్యాండ్స్ ముసుగులో అనధికారిక వెంచర్లు నిర్వహిస్తున్న రియల్ వ్యాపారులకు ఎట్టకేలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. గుండాల మండలం పరిధిలోని మరిపడిగ, అనంతారం, వెల్మజాల తదితర గ్రామాల్లో ఫామ్‌ల్యాండ్స్ పేరుతో భూములను అభివృద్ధి చేసి జూలై 9,2021న మున్సిపల్ అడ్మిట్ స్టేషన్ అర్బన్ డెవెలప్‌మెంట్ జారీ చేసిన మెమో నెంబర్ 246|ప్రీఎల్‌జీ III|2020 జారీ చేసిన ఉత్తర్వులను, ఆగష్టు 25,2020న స్టాంప్స్ రిజ్ట్రేషన్ శాఖ వారి మెమో సంఖ్య రిజ్ట్రేషన్ మెమో సంఖ్య జీ2|257|2019వ జారీ చేసిన నిబంధనలకు విరుద్ధంగా అనధికారిక వెంచర్లుగా అమ్ముతున్నారని, రియల్ దందా నిర్వహించే

2లో...






# ఫ్లెక్సీ...

- ఒకే ఒక్క ఛాన్స్ అంటున్న బిసి నేతలు
- ఆసక్తికరంగా నల్లగొండ రాజకీయాలు

**నల్లగొండటౌన్ ప్రభాతవార్త :** అసెంబ్లీ ఎన్నికల టైం దగ్గరపడుతున్న వేళ ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల్లోని బిసి నేతలు.. టిక్కెట్లు ఆశిస్తున్నారు. బిసీవాదాన్ని ప్రత్యేకంగా తెరపైకి తీసుకొచ్చే పనిలో పడ్డారు. త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలకు వేదికకాబోతుంది తెలంగాణ. ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ ఆ మూడ్‌లోకి వెళ్లిపోయాయి. వ్యూహాలు, ప్రతివ్యూహాలను సిద్ధం చేస్తూ...పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి. దాదాపు ప్రతిపక్షాలన్నీ బిఆర్‌ఎస్‌ను ఓ రేంజ్‌లో టార్గెట్ చేస్తున్నాయి. మూడోసారి కూడా తామే గెలుస్తామన్న ధీమాలో ఉంది గులాబిపార్టీ. మరోవైపు నేతలు పార్టీలు మారిపోతున్నారు. అటునుంచి ఇటునుంచి అటు అన్నట్లు ఉంది తాజా పరిస్థితి. ఇదిలా ఉంటే ..

2లో...

### మద్యం షాపులకు
# నోటిఫికేషన్ విడుదల

- ధరఖాస్తుల పేరుతో యాదాద్రి జిల్లాకు రూ.50కోట్ల పైనే ఆదాయం టార్గెట్
- ధరఖాస్తుల చివరి తేదీ 18న లక్కీడ్రా21, రాయగిరి రాధాకృష్ణ ఫంక్షన్‌హా



**భువనగిరి, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వైన్‌షాపుల ధరఖాస్తుల పేరుతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ.200 కోట్లపైనే ఆదాయం సమకూర్చుకునే టార్గెట్‌తో ఎక్సైజ్ పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ధరఖాస్తుల నుండి రూ.50కోట్ల విధంగా ఎక్సైజ్ సిబ్బంది ఎక్ససైజ్ చేస్తోంది. రాష్ట్ర శాసనసభ ఎన్నికలు సంబవిప్పిస్తున్న సందర్భంలో ప్రభుత్వం వైన్‌షాపుల గడువు మరో మూడు నెలలు ఉండగానే నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్త షాపులకు ధరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 1వ తేదీన నిర్ణయం తీసుకోగా 4వ తేదీన గెజిట్ నోటిఫికేషన్ జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు విడుదల చేశారు. 4వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఎక్సైజ్ అధికారులు ధరఖాస్తులను స్వీకరించనున్నారు. 21వ తేదీన రాయగిరిలోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్‌హాల్‌లో లక్కీడ్రా ద్వారా వైన్ షాపులను కేటాయించనున్నారు. రానున్న రెండు సంవత్సరాల వ్యవధిలో

2లో

## పారిశుధ్య కార్మికుల ముందస్తు అరెస్టులు



మొదటి పేజీ తరువాయి

విడుదల చేశారు. సమస్యలు పరిష్కరించకపోగా అరెస్టులకు పాల్పడడం అన్యాయమని, ఉద్యమాలను అణచివేసే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందని జెఎసి నాయకులు, రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. నెల రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం ఎంత మేరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. మల్టీపర్పస్ వర్కర్స్‌కు రూ. 1000 వేతనం పెంచి చేతులు దులుపుకుంటే సరిపోతుందా అంటున్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలకనుగుణంగా నెలకు రూ. 9500 వేతనం ఏ మూలకు సరిపోతుందని విమర్శిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో ముందస్తుగా సమ్మెలో ఉన్న పారిశుధ్య కార్మికులను అరెస్టు చేశారు. హుజూర్‌నగర్, కోదాడ, నడిగూడెం, మునగాల, అనంతగిరి, గరిడేపల్లి, మోతె, పెన్‌పహాడ్, నూతనకల్, ఆత్మకూరు(ఎస్), అర్వపల్లి తదితర మండలాల్లో అరెస్టుల పర్వం కొనసాగింది. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామాల్లో సుమారు 3 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలని జూలై 6న నిరవధిక సమ్మెకు దిగారు. నెల రోజుల నుండి సమ్మెలో భాగంగా రోజుకొక కార్యక్రమాన్ని చేపట్టారు. ధర్నాలు, రాస్తారోకోలు, అంబేద్కర్ విగ్రహాలకు వినతిపత్రాలు, అర్ధనగ్న ప్రదర్శనలు, కళ్లకు గంతలు కట్టుకుని నిరసనలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు, మండల స్థా యి అధికారులకు వినతిపత్రాలు ఇవ్వడం, భిక్షాటన తదితర కార్యక్రమాలను చేపట్టి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం మాత్రం సమస్యను సమస్యగానే ఉంచింది తప్ప పరిష్కారానికి చొరవ చూపడం లేదని వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నాయకులు అంటున్నారు. గ్రామాల్లో వారు చేస్తున్న సేవలను గుర్తించాలంటున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో కార్మికుల సమ్మెను విరమింపజేసి వారి సేవలను వినియోగించుకోవాలనే ఆలోచన ప్రభుత్వం చేయకపోవడాన్ని జెఎసి నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. భారీ వర్షాలతో ఒక వైపు అంటు వ్యాధులు, మరో వైపు సీజనల్ వ్యాధులు గ్రామాల్లో ప్రబలుతున్నాయి. ఇప్పటికే కండ్ల కలక అంటువ్యాధి గ్రామాల్లో విస్తరిస్తుంది. మరో వైపు దోమల బెడద తీవ్రం కావడంతో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రస్తుతం వారి సేవలు అవసరమైనందున ప్రభుత్వం జెఎసి నాయకులతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలంటున్నారు. ఇదిలా ఉండగా నెల రోజులుగా గ్రామాల్లో పారిశుధ్య పనులు అంతంతమాత్రంగానే కొనసాగుతున్నాయి. సర్పంచ్‌లు, అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు చూసినప్పటికీ పూర్తి స్థాయిలో పనులు ముందుకు సాగని పరిస్థితి. ఇంటింటికి తిరిగి తడి, పొడి చెత్తను తీసుకెళ్లే నాథుడే కరువయ్యారు. మురుగు కాలువల్లో దోమలు ముసురుతున్నాయి. దుర్వాసన వస్తుంది. ఎన్నో సమస్యలు ముందుకు సాగనందున వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పలు పార్టీల, ప్రజా సంఘాల నాయకులు కార్మికులను అరెస్టు చేసిన సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రధానంగా సర్వీస్ క్రమబద్ధీకరించి సమాన పనికి సమాన వేతనం చెల్లించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని ఒక వైపు నాయకులు మరో వైపు పారిశుధ్య కార్మికులు కోరుతున్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయానికై ఎదురు చూస్తున్నారు.








## వెంచర్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేసిన అధికారులు

మొదటి పేజీ తరువాయి

వ్యక్తులు తమ దగ్గర ఉన్న రికార్డు వివరాలను మరో మూడు రోజులోగా సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని కోరుతూ పంచాయతీ అధికారులు నోటీసులు గురువారం అందజేశారు. సకాలంలో వెంచర్లు నిర్వహించే వ్యక్తులు రికార్డులు ఇవ్వకపోతే అక్రమ ఫామ్ ల్యాండ్స్ వ్యవహారాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపించడం జరుగుతుందని అదికారులు రియల్ దంద వ్యాపారం నిర్వహించే వ్యక్తుల జారీ చేసిన లిఖితపూర్వక నోటీసులో స్పష్టంగా పేర్కొ న్నారు. ఇదిలా ఉంటే ఫామ్‌ల్యాండ్స్ ముసుగులో వెంచర్లు నిర్వహించడమే కాకుండా నిబంధలకు విరుద్ధంగా గుంటలుగా, గజాలుగా రిజిస్ట్రేషన్‌లో పట్టాల మార్పిడి చేసుకున్న వ్యక్తులే తిరిగి కొద్ది రోజుల కాల వ్యవధిలోనే అవే భూములను వ్యవసాయోతర భూములుగా మార్చుకుని దర్జాగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఓపెన్ ప్లాట్లుగా గజాలుగా మారుతున్న సంఘటనపై అటు జిల్లా రిజిస్ట్రేషన్ అధికారులు, ఇటు జిల్లా పంచాయతీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విచారణ జరిపించే పనుల్లో పూర్తిగా నిమగ్నమైనట్లు తెలుస్తుంది. ఫామ్ ల్యాండ్స్ ముసుగులో అనధికారిక వెంచర్లుగా కొనసాగుతున్న వెంచర్లు వద్ద ఇవి అక్రమ ఫామ్ ల్యాండ్స్, అక్రమ వెంచర్లు అని, ఇట్టి భూములను కొనడం, అమ్మడం నిషేధం అంటూ సదరు గ్రామపంచాయతీల సారధ్యంలో ఎట్టకేలకు బోర్డులు ఏర్పాటు చేశారు.

## మద్యం షాపులకు నోటిఫికేషన్ విడుదల







మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ, పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికలు వరుసగా ఉండడంతో ఒక్కో షాపుకు సుమారు 10 నుండి 15 ధరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు ఎక్సైజ్ భావిస్తోంది. ఈ నేపథ్యంలో యాదాద్రి జిల్లాలో ఉన్న 82 వైన్స్ షాపులకు ధరఖాస్తుల ద్వారా డిపార్టుమెంట్‌కు భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉంది. గతంలో 82 షాపులకు గాను 1379 ధరఖాస్తులకు రాగా రూ.27 కోట్ల ఆదాయం వచ్చినట్లుగా అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికల సీజన్ నడుస్తున్న నేపథ్యంలో గతంలో కన్నా ఎక్కువగా ధరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు భావిస్తున్నారు. ధరఖాస్తులను తీసుకునేందుకు జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో రెండు చోట్ల కౌంటర్‌లు ఏర్పాటు చేశారు. భువనగిరి స్టేషన్ పరిధిలోని ఒకటి నుండి 27 వరకు గల షాపులు, ఆలేరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 46 నుండి 67 నెంబర్‌లు గల షాపులకు దరఖాస్తులు చేయదలచిన వారు భువనగిరి పట్టణంలోని తాతానారులో గల ఎక్సైజ్ స్టేషన్‌లో ధరఖాస్తులు చేయాలి. రామన్న పేట ఎక్సైజ్ పరిధిలో గల 28 నుండి 45 నెంబర్ వరకు గల షాపులకు, 68 నుండి 82 వరకు గల షాపులకు భువనగిరి పట్టణ జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో ధరఖాస్తులు సమర్పించాలని సూపరింటెండెంట్ నవీన్‌కుమార్ తెలిపారు. జిల్లాలో ఉన్న జనాభా ప్రాతిపదికన వైన్స్ షాపులకు రిజర్వేషన్‌లు ఖరారు చేశారు. 21 షాపులకు రిజర్వేషన్‌లను కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ, ఓపెన్ కేటగిరి, గౌడ సామాజిక వర్గం ఇలా నాలుగు కేటగిరిలుగా విభజించి ఎస్సీలుకు 07, ఎస్టీలకు 01, ఓపెన్ కేటగిరి 53, గౌడ సామాజిక వర్గానికి 21 షాపులను ప్రకటించారు.

## ప్లీజ్...

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నేతలు బిసివాదాన్ని తెరపైకి తీసుకు వస్తున్నారు. ఈసారి తమకు ఎలాగైనా ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. ఈ మధ్యనే కాంగ్రెస్‌లోకి కీలక నేతలు సమావేశాలు కూడా నిర్వహించుకున్న సీన్లు కనిపించాయి. ఇక అధికార బిఆర్ఎస్‌లోని నేతలు కూడా ..టికెట్లపై ఆశలు పెంచుకుంటున్నారు. వన్ ఛాన్స్ ప్లీజ్ అంటూ హైకమాండ్ పెద్దలను ప్రసన్నం చేసుకుంటున్నారు. దీంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలలో బిసివాదం ప్రధానంగా తెరపైకి వస్తోంది. ఫలితంగా ..నల్లగొండ రాజకీయం రసవత్తరంగా మారుతున్న పరిస్తితి కనిపిస్తోంది.

**అధికార, ప్రతిపక్ష పార్టీల్లో సేమ్ సీన్..**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నియోజకవర్గాలను చూస్తే .. ఎస్సీ, ఎస్టీ రిజర్వ్‌డ్ సెగ్మెంట్లు మినహాయిస్తే మిగిలినవి 9 జనరల్ స్థానాలు ఉనాన్నయి. కాం గ్రెస్ పరంగా చూస్తే ..ఇందులో ఉన్న మెజార్టీ సీట్లు కీలక నేతల చేతుల్లో ఉన్నాయి. కోదాడ, హుజూర్‌నగర్ తమ అడ్డాలుగా చెప్పుకుంటున్నారు. ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు, ఇకసాగర్, మిర్యాలగూడ నియోజకవర్గాలలో జానారెడ్డి, నల్లగొండ, మునుగోడు, భువనగిరి సీట్లపై ఎంపి కోమటిరెడ్డి అధిపత్యం చెలాయిస్తున్నారు. ఇక సూర్యపేటలో దామోదర్‌రెడ్డి, పటేల్ రమేష్‌రెడ్డి వంటి నేతలు ఉన్నారు. ఈ నేపథ్యంలో ..ఆయా నియోజకవర్గాలలో బిసి నేతలు సరికొత్త డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నారు. ఈ ఒక్కసారైనా తమకు ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. మునుగోడుకు సంబంధించి పద్మశాలీ సామాజికవర్గానికి చెందిన కైలాస్ నేత టికెట్ ఆశిస్తున్నారు. ఓయు విద్యార్థినేతగా కూడా గుర్తింపు ఉన్న తనకు ఈసారి టికెట్ ఇవ్వాలని అధినాయకత్వాన్ని కోరుతున్నారు. ఆలేరులో చూస్తే.. బీర్ల అయిలయ్యకూడా టికెట్ రేసులో ఉన్నారు. ప్రధానంగా భువనగిరి పార్లమెంట్ పరిధిలో బిసిల జనాభా ఎక్కువగా ఉంది. ఫలితంగా ఈపరిధిలో రాజకీయాలు చేస్తున్న పొన్నాల లక్ష్మయ్య, చెరుకు సుధాకర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు వంటి నేతలు బిసి కోటాలో సీట్లు ఆశిస్తునా న్నరు. ఈ నేపథ్యం లోనే.. ఉదయపూర్ డిక్లరేషన్ కూడా అమలు చేయాలని నల్లగొండ జిల్లాకు చెందిన కాంగ్రెస్ బిసి నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక అధికార పార్టీలో ఈ పరిస్థితి ఎకు క్కవగా ఉంది. మునుగోడు ఉప ఎన్నికల వేళ బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి టికెట్ ఇవ్వాలని భావించినప్పటికీ అలా జరగలేదు. అయితే ఈసారి మాత్రం.. ఇక్కడ నుంచి బిసికే టికెట్ ఇవ్వాలని స్థానిక నేతలు కోరుతున్నారు. నారాబోయిన రవిముదిరాజ్, కర్నె ప్రభాకర్‌తోపాటు కొద్దిరో జుల కిందట బిఆర్ఎస్‌లో చేరిన పల్లె రవికుమార్‌గౌడ్ కూడా గులాబి పార్టీనుంచి టికెట్ ఆశిస్తున్నారు. ఇక సాగర్‌లో చూస్తే.. నోముల భగత్‌కు కాకుండా స్థానికులమైన తమకు ఈసారి ఛాన్స్ ఇవ్వాలని గురవయ్యయాదవ్, రంజిత్ యాదవ్ వంటి నేతలు కోరుతున్నారు. ఇప్పటికే గ్రౌండ్ ప్రిపరేషన్ చేసుకుంటున్నారు. ఇక నల్లగొండ నియోజకవర్గంలో కూడా కంచర్లకు దీటుగా మరో బిసినేత పిల్లి రామరాజు యాదవ్ కూడా తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక కోదాడ నియోజకవర్గంలో వనపర్తి లక్ష్మినారాయణ ఉన్నారు. ఈయన పెరిక సామాజికవర్గంలో బలమైన నేతగా ఉన్నారు. లక్ష్మినారాయణ భార్య శిరీష కోదాడ మున్సి పల్ చైర్‌పర్స న్‌గా కొనసాగుతున్నారు. ఇక్కడ పెరిక సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, ఈసారి తనకు టికెట్ ఛాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. హుజూర్‌నగర్‌లో పిల్లుట్ల రఘు, కోదాడలో అంజియాదవ్ వంటి నేతలు ఇండిపెండెంట్‌గా ముందుకు వెళుతున్నారు. తమకు ఏదైనా ప్రధాన పార్టీ టికెట్ ఇస్తే బరిలో నిలవాలని, ఇవ్వకున్నా స్వతంత్రంగానైనా పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. మొత్తంగా ఎన్నికలకు ముందే కులాలవారీగా ఎవరికి వారు ప్రయత్నాలు చేసుకునే పనిలో పడా ్డరు నేతలు. దీనికి బిసివాదాన్ని జోడిస్తూ.. అధినాయకత్వాలను ఆలోచనలో పడేయాలని, ఎలాగైనా టికెట్ ఛాన్స్ కొట్టాలని చూస్తున్నారు. అయితే ఆయా నేతల ప్రయత్నాలను పార్టీ అధినాయకత్వాలు ఎలా చూస్తాయనేది చూడాలి...!

## జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న టియుడబ్ల్యుజె

కోదాడ రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త



జర్నలిస్టుల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నది టియుడబ్ల్యుజె హెచ్ - 143 మాత్రమేనని సీనియర్ జర్నలిస్టు లావుడ్యా రమేష్ అన్నారు. ఐజెయు నుండి సభ్యత్వం రద్దు చేసుకుని టియుడబ్ల్యుజెహెచ్ 143లో ఆ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు వంగవీటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ వారధిగా ఉంటూ నిత్యం జర్నలిస్టుల సమస్యలపై, ఇండ్ల స్థలాలకై పోరాడుతున్న యూనియన్ టియుడబ్ల్యుజె హెచ్ 143 మాత్రమేనన్నారు. యూనియన్ విధి విధానాలకు ఆకర్షితుడై యూనియన్‌లో సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్ అభినందనలు తెలిపారు. వారితో పాటు యూనియన్ నాయకులు, జర్నలిస్టులు రమేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు పడిశాల రఘు, మాతంగి సురేష్, నూకపంగు గోపాలకృష్ణ, నూకపంగు ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుమారుడిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించిన కోదాడ ఆర్డీవో

కోదాడ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త



ఇటీవల బదిలీపై కోదాడ ఆర్డీవోగా విచ్చేసిన సూర్యనారాయణ తన పెద్ద కుమారుడైన షణ్ముఖ నాయుడిని స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని హెచ్ఇసి గ్రూప్‌లో చేర్పించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్ షణ్ముఖ నాయుడికి అడ్మిషన్ అందించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చేర్పించినందుకు ఆర్డీవో సూర్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

## కార్యకర్తల అభిష్టం మేరకు త్వరలో కాంగ్రెస్‌లోకి : చింతల

బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త



బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి కార్యకర్తల అభిష్టం మేరకు త్వరలో ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నట్లు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బట్టుగూడెం గ్రామంలోని హిందుస్థాన్ కంపెనీ కార్మిక సంఘం అధ్యక్షులు, ఐఎన్‌టియుసి డివిజన్ అధ్యక్షులు ఎండి.చాంద్‌పాషా జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులుగౌడ్‌లు పాల్గొని కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో ఎవ్వరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా కృషి చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సత్తిరెడ్డి, ఎంపిటిసిలు గోలి నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సింగల్‌విండో వైస్ చైర్మన్ బాలక్రిష్ణ, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, పెంటయ్య, సురేష్, బెండ ప్రవీణ్, శ్రీనివాస్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బసవయ్య తదితరులున్నారు.

## కోదాడ డివిజన్‌లో 24 మద్యం దుకాణాలకు టెండర్లు

కోదాడ రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలకు టెండర్లను ఆహ్వానించేందుకు నోటిఫికేషన్‌ను శుక్రవారం విడుదల చేసింది. దీనిలో భాగంగా కోదాడ డివిజన్‌లో రిజర్వేషన్లను కలిపి 24 షాపులకు టెండర్లను ఆహ్వానించినట్లు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి అనిత ఒక ప్రకటనలో తెలిపారు. రూ. 2 లక్షల నాన్ రిఫండబుల్ డిడితో పాటుగా ఎక్సైజ్ విభాగం వారి సూచనల ప్రకారం సంబంధిత ధృవపత్రాలతో ఈ నెల 4వ తేదీ నుండి 18వ తేదీ వరకు ధరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. 21వ తేదీన దుకాణాలను డ్రా పద్దతిలో కేటాయించనున్నట్లు తెలిపారు. 24 దుకాణాల్మోల అనంతగిరి 065 ఎస్సీ సామాజిక వర్గానికి కేటాయించగా పట్టణ పరిధిలోని 48, 50, 54, 56, 58, నల్లబండగూడెం 59, బరాఖత్‌గూడెం 69, మునగాల 67 నెంబర్లు గల దుకాణాలను గౌడ సామాజికవర్గానికి మిగిలిన 49, 51,52, 53, 55, 57, 60, 61, 62, 63, 64, 66, 68, 70, 71 దుకాణాలను జనరల్ విభాగానికి కేటాయించినట్లు ఆమె తెలిపారు.

## కాందీశికుల భూములను పరిరక్షించాలి : టిడిపి

చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో ఉన్న కాందీశికులకు చెందిన 401 ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం స్వదీనం చేసుకోవాలని టిడిపి నియోజవకర్గ ఇంచార్జీ జక్కలి అయిలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం టిడిపి నాయకులతో కలిసి ఆయన కాందీశికులకు చెందిన సదరు భూమిని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ రూ.కోట్ల విలువచేసే ఈ భూములను ప్రభుత్వం స్వాదీనం చేసుకుని భూమిలేని పేద ప్రజలకు భూ పంపిణీ చేయాలన్నారు. జిల్లాకు చెందిన మంత్రి, ఎమ్మెల్యేలు సదరు భూమిని కాజేసేందుకు ప్రజా ఆదరణ పొందుతున్న అధికారులను అకారణంగా బదిలీ చేసి అవినీతి పరులను ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోసుకొండ వెంకటేశం, నల్ల పర్వతాలు, మారగోని అశోక్, ముద్దం శ్రీనివాస్, తడక కోటేశ్వర్, కందగట్ల మురళి, దేప నగేష్, సుంకరి జంగయ్య, ఆనగట్ల నరసింహా, ఎండి.జాంగీర్, బత్తుల శ్రీనివాస్, జయేందర్ తదితరులున్నారు.

## హనుమాన్‌నగర్‌లో తల్లిపాల వారోత్సవాలు

చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త

పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంలాంటిదని, ప్రతి ఒక్కరు తల్లిపాలపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలని కౌన్సిలర్ కాంశెట్టి శైలజా భాస్కర్ గుప్తా అన్నారు. హనుమాన్‌నగర్‌లోని అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం తల్లిపాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ ఎం.జ్యోతి, ఆశా కార్యకర్త చెన్నోజు స్వాతి, ఆయా బి.సైదమ్మ, గర్భిణీలు, కాలనీ వాసులు, తల్లులు తదితరులున్నారు.

## స్కూల్ స్వీపర్ల కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

- వారసులకు ఉద్యోగాలివ్వాలి

-కొనసాగుతున్న 40వ రోజు సమ్మె

నల్లగొండటౌన్ ఆగస్ట్ 4 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా పరిషత్ ముందు తెలంగాణ రాష్ట్ర, జిల్లా, మండల పరిషత్ స్కూల్ స్వీపర్ల సంఘం ఆధ్వర్యంలో 40వరోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డికి శుక్రవారం వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అతి తక్కువ రూ.1 623లు, రూ.4వేల వేతనాలు చెల్లిస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. జీవితాంతం స్కూల్ స్వీపర్లుగా పని చేస్తూ మరణించిన కుటుంబాలను కనీసం కనికరించలేదని, మరణించినపుడు చావుఖర్చులు కూడా ఇవ్వలేదని అన్నారు. మరణించిన స్వీపర్ల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, వయసు పైబడిన వారికి రూ. 15 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇచ్చి రూ.10,500లు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వీపర్లను పర్మినెంట్ చేసి ఖాళీ పోస్టులు భర్తీ చేసే వరకు ఇతర సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ నిరాహార దీక్షలో తెలంగాణ రాష్ట్ర మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలల స్వీపర్ల సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు పనస నరసింహగౌడ్, ఉపాధ్యక్షులు ఎండి.సత్తార్, పి.ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎండి.అనీఫ్, కె.యాదగిరి, మహిళ అధ్యక్షురాలు పూలమ్మ, ఎం.నాగయ్య, లింగయ్య, ఎం.దేవి, కోటయ్య, వెంకటనారాయణ, ఎన్.స్వామి, చెన్న కృష్ణయ్య, నాగయ్య, కృష్ణవేణి, సోమలింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి - సిపిఎం

గరిడేపల్లి ఆగస్టు 4 ప్రభాతవార్త



గరిడేపల్లి ఎంపిడివో కార్యాలయం ముందు శాంతియుతంగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను పోలీసులు అరెస్టు చేసి నిర్భందించడం సరైందికాదని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఉన్న పంచాయతీ కార్మికులను శుక్రవారం ఆయన పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సమస్యల పరిష్కారంకోసం శాంతియుతంగా నిరసనలు చేస్తుంటే వారిని అక్రమంగా అరెస్టు చేయడం చాలా బాధాకరమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం బడుగు బలహీన వర్గాలకు మేలు జరుగుతుందనుకుంటే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్న చందంగా ప్రభుత్వం పనితీరు ఉందన్నారు. గత ప్రభుత్వం పాలనలో ఉద్యమ సమయంలో ఇలాంటి నిరసనలు, ధర్నాలు, ఆందోళనలు చేసి తెలంగాణను సాధించుకున్న విషయం ప్రభుత్వం గుర్తుంచుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చిన అనంతరం మాట మార్చి పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జివో నెం 60 ప్రకారం వేతనాలు అందివాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండ సైదులు, జానయ్య, వెంకన్న, లింగమ్మ, మచ్చ సైదులు,సుధాకర్, రమేష్, రాజు, పిట్ట వెంకన్న, బజారు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పసిబిడ్డలకు తల్లి పాలు శ్రేష్టం - సిడిపివో విజయలక్ష్మి

గరిడేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త

అప్పుడే పుట్టిన పసిబిడ్డలకు తల్లి ముర్రుపాలు తాగించడం ద్వారా రోగనిరోధక వ్యవస్థ పటిష్టమవుతుందని అంగన్‌వాడీ సిడిపివో విజయలక్ష్మి అన్నారు. మండలంలోని గరిడేపల్లి, రాయినిగూడెం, గానుగబండ గ్రామాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సమావేశాలు,ర్యాలి నిర్వహించారు. గరిడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతు పుట్టిని సమయం నుంచి ఆరునెలలపాటు తల్లి పాలు బిడ్డకు పట్టించాలని కోరారు. తల్లి పాల ద్వారా రోగనిరోధకశక్తితో పాటు మెదడు పెరుగుదలకు దోహద పడుతుందన్నారు. అరునెలలపాటు తల్లి పాలు పట్టడం ద్వారా నీళ్ల విరోచనాలు, శ్వాసకోస వ్యాధులకు గురికాకుండ ఉంటారని తెలిపారు. ఆరునెలల అనంతరం అనుబంధ పోషకాహారాలు అందించడం ద్వారా పోషణలోపం జరగకుండా చూసుకోవచ్చన్నారు. అనుబంధ ఆహారాలతో పాటు తల్లి పాలను రెండు సంవత్సరాల వరకు ఇవ్వడం వల్ల పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని తెలిపారు. మండలంలోని గరిడేపల్లితో పాటు గానుగబండ, రాయినిగూడెం గ్రామాల్లో ర్యాలి నిర్వహించారు. కార్యక్రమంలో గరిడేపల్లి,రాయినిగూడెం, గానుగబండ సర్పంచులు త్రిపురం సీతారాంరెడ్డి, దోసపాటి స్వరూపబిక్షం, పంగ వీరస్వామి ఎంపిటిసి కడియం స్వప్నవెంకటరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పోకల వెంకమ్మ, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్లు, ఏపిఎం, విబికెలు తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే వీరేశం పరామర్శ

కట్టంగూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఇరువురి కుటుంబాలతోపాటు, మండలంలోని చెర్వుఅన్నారం గ్రామానికి చెందిన పార్టీ నాయకున్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. శుక్రవారం మండలకేంద్రానికి చెందిన మద్దెల పార్వతమ్మ మృతిచెందడంతో ఆమె మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇటీవల మృతిచెందిన అంబేద్కర్‌నగర్‌కు చెందిన మాతంగి నర్సింహ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా గాజుల రామస్వామి ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకోగా అతన్ని పరామర్శించి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వీరేశం వెంట మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి 2 మాద యాదగిరి, నాయకులు ఎడ్ల పెద్దరాములు, మిట్టపల్లి శివ, గోశిక అంజన్ కుమార్, ఐతగోని నర్సింహ, సోమగోని రామకృష్ణ, గంటెకంపు లింగయ్య, కానుగు శ్రీను, చెరుకు శ్రీను, గుండు పరమేష్, గుండు శేఖర్, చిక్కుల్ల లింగయ్య, ఐతగోని సైదులు, మేడి నాగరాజు మాతంగి శంకర్ మాతంగి యాదయ్య మేడి చంటి, చౌగోని కన్నయ్య,గణేష దాసరి సంజయ్, ఇంద్రకంటి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి మద్యంపై ఉన్న శ్రద్ధ సాగు నీటి విడుదలలో లేదు

కోదాడ టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం టెండర్లను పిలవడంలో ఉన్న శ్రద్ధ సాగు నీటిని విడుదల చేయడంలో లేదని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఒరుగంటి ప్రభాకర్ ఎద్దేవా చేశారు. శుక్రవారం స్థానిక ఎన్‌టిఆర్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లోని రైతుల గోడును ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వర్షాకాలం సీజన్ ప్రారంభమై 15 రోజులు గడుస్తున్నా నేటికీ సాగర్ ఎడమ కాలువ నీరు రైతాంగానికి అందించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగా నికి సాగర్ ఎడమ కాలువకు నీరు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికలు సమీపిస్తుండడంతో ఎన్నికల స్టంట్‌తో రుణమాఫీ ప్రకటన చేస్తుందని, రైతులు చేసిందేమీ లేదన్నారు. రుణమాఫీ ఏకకాలంలో రైతులకు రూ. 2 లక్షలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోదాడ నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్దిదారులకు ఎలాంటి మౌళిక సదుపాయాలు లేకుండా పంపిణీ చేశారని, ప్రభుత్వం వెంటనే లబ్దిదారులకు మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయకుండా విస్మరించారని, బిఆర్ఎస్ నేతలు గత ఎన్నికల హామీలు మర్చి అభివృద్ధి చేశారని ఆర్భాటం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్యం పడకేసిందని, గ్రామపంచాయితీల్లో నిధుల కొరతతో అనేక రకాల ఇబ్బందులు ఉన్నాయని, ప్రభుత్వం గ్రామాల్లో పారిశుద్యాన్ని గాలి



కొదిలేసిందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నంబూరి సూర్యం మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరోమారు మాయ మాటలతో అధికారంలోకి వచ్చేందుకు కెసిఆర్ పన్నాగాలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. దళిత బంధు పేరుతో ప్రజలను మోసగిస్తున్నారన్నారు. ఈ సమా వేశంలో దోసపాటి రాములు, చేపల శ్రీనివాస్, కొల్లు నరసయ్య, చిలు కూరు వైస్ ఎంపిపి జనవనేని కృష్ణారావు, శ్రీమన్నారాయణ, సాతులూరి గురవయ్య, సైదిరెడ్డి, సైదులు, జీవుల నాయక్, భాస్కర్, సైదులు, దుర్గారావు, పల్లపు నాగేశ్వరరావు, మైకు నాగులు, థామస్, నాగిరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరద కాలువను నిర్మించి పంట పొలాలను కాపాడాలి

కోదాడ రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త

కోదాడ నుండి ఖమ్మం వరకు నూతనంగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో నిజాం కాలం నాటి నుండి రోడ్డు పక్కన ఉన్న వరద కాలువను పూర్తిగా పూడ్చివేయడం వలన రైతులందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ్మర, బొజ్జగూడెం తండా గ్రామాల రైతులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పై పొలాల నుండి వచ్చు సాగర్ నీరు, అధిక వర్షాలతో వచ్చే వర్షపు నీటితో దిగువన ఉన్న ప ంట పొలాలు పూర్తిగా నీటిలో మునిగిపోతున్నాయని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సుమారు 150 ఎకరాల్లో వేసిన వరి నాటు వరదకు కొట్టుకుపోయి రూ. 10 లక్షల వరకు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు.



తక్షణమే వరద కాలువను నిర్మించే విధంగా కాంట్రాక్టర్‌కు ఆదేశాలిచ్చి తమకు శాశ్వత పరిష్కారం చూపి న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, సామినేని నరేష్, జయప్రకాష్, బాలకృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల అరెస్టు

మునగాల, ఆగస్టు 4 ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని పారిశుద్య కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 30వ రోజుకు చేరింది. శుక్రవారం మండల కేం ద్రమైన మునగాలలో పారిశుద్య కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. పాలకుర్తిలోని పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావు క్యాంపు ఆఫీస్‌ను ముట్టడిస్తారనే ఉద్దేశ్యంతో ముందు జాగ్రత్తగా అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చల కూరి స్వరాజ్యం మాట్లాడుతూ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతి యుతంగా సమ్మె చేస్తున్న పారిశుద్య కార్మికులను అరెస్టు చేయడం అన్యాయ మన్నారు. కార్మికుల సమ్మెను అణచివేసేందుకు ప్రభుత్వం అరె స్టులు చేయిస్తుందన్నారు. కారి ్మకుల న్యాయమైన సమస్యలను పరిష్క రించాలని, అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, ఎల్. నాగార్జున, తిరపయ్య, వస్రాం, భిక్షం, వెంకన్న, విమల, రేణుక, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల అరెస్టు

నడిగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించాలని పారిశుద్య కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 30వ రోజుకు చేరింది. శుక్రవారం మండల కేం ద్రమైన నడిగూడెంలో పారిశుద్య కార్మికులను పోలీసులు అరెస్టు చేశారు. పాలకుర్తిలోని పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎ ర్రబెల్లి దయాకర్‌రావు క్యాంపు ఆఫీస్‌ను ముట్టడిస్తారనే ఉద్దేశ్యంతో ముందు జాగ్రత్తగా అరెస్టు చేసి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్య నారాయణ, సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడుతూ అరెస్టులకు పాల్ప డడం అన్యాయమన్నారు. కార్మికుల సమ్మెను అణచివేసేందుకు ప్రభు త్వం అరెస్టులు చేయిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికుల మండల అధ ్యక్షుడు నాగరాజు, సుభాని, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటమ్మ తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు హెల్మెట్లు, నోట్ బుక్స్ పంపిణీ

నడిగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని రత్నవరం గ్రామంలో భవన నిర్మాణ కార్మికులకు న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్న నేపధ్యంలో శుక్రవారం కార్మికులకు, తాపీ మేస్త్రీలకు హెల్మెట్లు, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రైనర్ కరుణసాగర్ మాట్లాడుతూ 15 రోజుల పాటు ఉచితంగా శిక్షణ ఇస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిక్షణ ఉద్దేశ్యాన్ని తె లి య ు జే స్తా అవగాహన కల్పించారు. భవనాల నిర్మాణంలో పాటించాల్సి న నైపుణ్యా లను తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, మండల



బిజెపి ప్రధా న కార్యదర్శి మేకల నాగరాజు, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

కోదాడ





# వాయిలసింగారంలో తల్లిపాల వారోత్సవాలు

అనంతగిరి, ఆగస్టు 4 ప్రభాతవార్త



మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరిస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టించాలన్నారు. ముర్రు పాలులో వ్యాధినిరోధక శక్తి అధికంగా ఉంటుందని, తల్లిపాలు అమృతమన్నారు. తల్లి పాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ మంగ, అంగన్‌వాడీ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమా పథకానికి ధరఖాస్తులు చేసుకోవాలి

నడిగూడెం, ఆగస్టు 4 ప్రభాతవార్త

వ్యవసాయ శాఖ ఆరవ విడత రైతు భీమా పథకానికి ధరఖాస్తులు ఈ నెల 5లోపు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి రాజగోపాల్‌రావు తెలిపారు. కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకం వచ్చి, ఇంతకు ముందు ధరఖాస్తులు చేసుకోని రైతులు ప్రస్తుతం ధరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. పట్టాదార్ పాస్‌పుస్తకం ధరణిలో డిజిటల్ సంతకమై 18 జూన్, 2023 వరకు పాస్ పుస్తకాలు పొందిన రైతులు మాత్రమే రైతు భీమాకు ధరఖాస్తులు చేసుకునేందుకు అర్హులన్నారు. ధరఖాస్తు ఫారానికి ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, డిజిటల్ సంతకమైన పాస్ పుస్తకం జిరాక్స్ ప్రతులను జత చేసి ధరఖాస్తులు అందజేయాలన్నారు. 14 ఆగస్టు 1964 నుండి 14 ఆగస్టు 2005 సంవత్సరాల మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే పథకానికి అర్హులన్నారు. భీమా చేసుకునే రైతులు నేరుగా వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించి ధరఖాస్తులను అందజేయాలన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం

కోదాడ రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త



పశుసంవర్ధకశాఖ ఆధ్వర ్యంలో శుక్రవారం మండలంలోని రామ లక్ష్మీ పురం, చిమిర్యాల, తమ్మర గ్రామాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు డాక్టర్ నాగేంద్రబాబు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకినట్లయితే అధిక జ్వరంతో భాదపడుతూ ఉంటాయని, నాలుక మీద, నోటిలో పుండ్లు ఏర్పడి పశువులు మేత మేయడానికి ఇబ్బందులకు గురవుతాయన్నారు. సూడు గేదెలకు గర్భస్రావమై పాడి రైతులకు నష్టం కలుగజేస్తుందన్నారు. వ్యాధి నివారణకు పశు పోషకులు, పాడి రైతులు తమ పశువులకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న టీకాలు వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వెంకటేశ ్వరరావు, విఎల్‌వోలు అరుణ, ఖాన్, సాయికృష్ణ, శ్రీను, చిన్న, పాడి రైతులు అన్నెం సత్య నారాయణరెడ్డి, కొప్పుల నారాయణరెడ్డి, మీగడ వీరయ్య, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయానికి కరెంట్ కట్

### ...పెండింగ్‌లో విద్యుత్ బిల్లులు

### ...నిలిచిపోయిన రెవెన్యూ సేవలు

*చందంపేట,4ఆగష్టు,ప్రభాతవార్త:*



విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో చందంపేట తహసీల్దార్ కార్యాలయానికి విద్యుత్ సిబ్బంది శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేశారు. బకాయి పడిన 20వేల రూపాయల విద్యుత్ బిల్లులు పెండింగ్‌లో ఉండటమే ఇందుకు కారణమని విద్యుత్ సిబ్బంది తెలిపారు. దీంతో రిజిస్ట్రేషన్ తదితర సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. 5నెలలనుండి ఇప్పటివరకు 20వేల రూపాయలకు పైగా విద్యుత్ బిల్లులు బకాయి ఉండటంతో విద్యుత్ శాఖ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశానుసారం విద్యుత్ సరఫరా నిలిపివేశారు. రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఇతరత్రా వాటికోసం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట పడిగాపులు కాయాల్సి వచ్చింది.

## పత్తి పంటలను పరిశీలించిన ఏవో మల్లారెడ్డి

*చందంపేట,4ఆగష్టు,ప్రభాతవార్త:*



చందంపేట మండలంలోని రేకులగడ్డ, కంబాలపల్లి, యల్మలమంద, తదితర గ్రామాలలో శుక్రవారం ఏవో మల్లారెడ్డి పత్తి పంటలను పరిశీలించారు. పత్తి పంటపై రైతులు రోగనివారణ పద్ధతి పాటించి ,రోగ సూక్ష్మపోషకాల లోపాన్ని గుర్తించి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆయన అన్నారు. నివారణ చర్యలకు మాగ్నిషన్ సల్ఫేట్ ద్రావణం లేదా ఫార్ములా ఫోర్,లేదా 19.19.19 సరైన మోతాదులో పిచికారి చేయాలన్నారు. నూతన పాస్ పుస్తకాలు కలిగిన రైతులు రైతుభీమా కోసం ప్రతి ఒక్కరూ ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అభిలాష్, వివిద గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలి

*పెద్దవూర, ఆగష్టు 4 ప్రభాతవార్త:*



పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ పాటుపడాలనే సంకల్పంతో మొక్కల పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర మ్‌న్ పాండు రంగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చింతపల్లి గ్రామంలో మొక ్కలను పంపిణీ చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకొని మానవాళి అభివృద్ధికి తోడ్పడుదాం అన్నారు. ప్రపతి ఒక్క మొక్క అమ్మతో సమానం అని గ్రామస్తులు కొని యాడారు. బుసిరెడ్డి ఫౌండేషన్ సభ్యులు ఇంటింటా పండ్ల మొక్కలు, జ్యూట్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో చింతపల్లి సర్పంచ్ ప్రభావతి సంజీవరెడ్డి, గ్రామస్తులు ఫౌండేషన్ సభ్యులు అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 4:*

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని బుసిరెడ్డి పౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండు రంగారెడ్డి సహకారంతో అనుముల మండలం కొరివేనిగూడెం గ్రామం లో పండ్ల మొక్కలు, జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించుకొని మానవాళి అభివృద్దికి తోడ్పడదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, గ్రామస్థులు, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## వీధి వ్యాపారస్థులందరూ తప్పనిసరిగా భీమా చేయించుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 4:*

హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య అధ్వర్యంల వీధి వ్యాపారస్తులందరూ తప్పనిసరిగా భీమా చేయించుకోవాలని హాలియా మున్సిపాలిటీ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం వీధి వ్యాపారస్థులందరికి భీమా పథకాలపై అవగాహన సదస్సు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 624 మంది వీధి వ్యాపారులకు ప్రభత్వం ద్వారా పదివేల రూపాయల చొప్పున అర్థిక సహాయాన్ని అందజేసినట్లు తెలిపారు. వీధి వ్యాపారులందరూ పీఎమ్ స్వానిధి సమృద్ది పథకంలో భాగంగా భీమా చేయించుకోవాలన్నారు. అనంతరం చిరువ్యాపారులకు భీమా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ అబ్దుల్ రషీద్, టీఎమ్‌సీ వసంత్‌కుమార్, టీపీసీ మెంబర్ షేక్ అన్వరుద్దీన్, బ్యాంకు మేనేజర్లు, లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు, అర్‌పీలు, వీధి వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు




## విద్యాశాఖ అదేశాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలిః ఎస్ఎఫ్ఐ

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 4:*




తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో , కేజీబీవీపీలలో, మోడల్ స్కూల్స్ లలోకి డీఈవో అనుమతి లేకుండా లోపలికి రావడానికి అనుమతి లేదని విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన ఇచ్చిన అదేశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియాలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ యూనిఫాం ఇవ్వలేదని, అశ్రమ పాఠశాలలో కేజీబీవీలో పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలు పూర్తి స్థాయిలో అందేలనది , మధ్యాహ్న భోజనం నిధులు లేవని, టీచర్ పోస్టులు భర్తీ లేదని ఇన్ని సమస్యలు ఉంటే పరిష్కారం చేయకుండా సమస్యల గురించి తెలుసుకొని పోరాడే వారిని రావొద్దని అంక్షలు పెట్టడం సమంజసం కాదన్నారు. తక్షణమే అదేశాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, సాయిచందు, సంపత్, నవీన్‌రెడ్డి, బ్రహ్మం, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జైపాల్‌రెడ్డి సహకారంతో మట్టి రోడ్డు నిర్మాణం

*బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త*



రైతులకు వ్యవసాయ పొలం వద్దకు పోవడానికి సరైన రోడ్డు లేక గ్రామ ప్రజలు, రైతులు పడుతున్న బాదలను చూసి మండల రైతు కో–ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి తన సొంత నిధులతో మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టారు. శుక్రవారం మక్త అనంతారం గ్రామంలో మట్టి రోడ్డు నిర్మాణం కోసం సమకూర్చిన రూ.50 వేలను రైతులకు అందజేశారు. గ్రామ ప్రజలు పోచమ్మ గుడి వద్దకి బోనాల పండుగ, ఇతరుల వ్యవసాయ పనుల కోసం పోవడానికి సదరు రోడ్డు దోహదపడుతుందన్నారు. నిధులు మంజూరు చేసి రోడ్డు పోయించిన మండల రైతు కో–ఆర్డినేటర్ జైపాల్‌రెడ్డికి ఆ గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పసులాది లావణ్య శ్రీనివాస్, ఉప సర్పంచు బాలబోయిన బసవయ్య యాదవ్, బిఆర్ఎస్ మండల నాయకులు కొలను దేవేందర్‌రెడ్డి, జక్కి నగేష్, దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తరబోయిన రాములు, పడమటి అంజిరెడ్డి, రౌరెల్లి వెంకటేశం, వెంకటేశం, శ్రీనివాస్, అచ్చయ్య, నరసింహా, గ్రామ ప్రజలు, రైతులు, మహిళలు తదితరులున్నారు.

## చిన్నేటి వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టకుంటే ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం

*బీబీనగర్, ఆగస్టు 4 ప్రభాతవార్త*



భువనగిరి మండలం అనాజిపురం బీబీనగర్ మండలంలోని రావిపహాడ్ తండా గ్రామాల మధ్య ఉన్న చిన్నేటి వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం మండల కార్యరి ్శవర్గ సభ్యులు సందెల రాజేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చిన్నేరు వాగు కాలువ దాటి రావిపహాడ్ గ్రామంతో పాటు ఇతర సుమారు 10 గ్రామాల పైచిలుకు గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారన్నారు. జిల్లా కేంద్రానికి చదువుల కోసం విద్యార్థులు, రైతులు తమ పొలాల వద్దకు రాకపోకలు సాగిస్తుంటారు. చిరు వర్షం పడినా ఈ రోడ్డు గుండా రాకపోకలు బంద్ అవుతాయని, ఇటీవల కురిసిన వర్షాలకు గత 50 రోజులుగా రాకపోకలు బంద్ అయాయ్యన్నారు. ఈ ప్రాంత ప్రజలు భువనగిరి వెళ్లాలంటే సుమారు 30 కిలో మీటర్లు తిరిగి ప్రయాణం సాగించాల్సి వస్తుందని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు తక్షణం చిన్నేటి వాగుపై బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పోంలో ఈ ప్రాంత ప్రజలు, రైతులను సంఘటితం చేసి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు.

## ఆర్డిఓను కలిసిన బిఆర్ఎస్ నాయకులు

*చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త*



చౌటుప్పల్ నూతన ఆర్డిఓగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జగన్నాథరావును బిఆర్ఎస్ మండల నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యఓఉలు గిర్కాటి నిరంజన్‌గౌడ్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి, నాయకులు చిన్నం బాలరాజు, ఎలువర్తి యాదగిరి, మల్కాజిగిరి కృష్ణ, మహేష్, సాయి, వెంకట్, అనిల్, శివశంకర్, శ్రీకాంత్, శ్రీశైలం తదితరులున్నారు.

## దివ్యాంగులకు చేతి కర్రల పంపిణీ

*చౌటుప్పల్, ఆగస్టు 4 ప్రభాతవార్త*

దివ్యాంగులకు సేవ చేయడం పూర్వజన ్మ సుకృతమని చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ ఎస్.దేవేందర్ అన్నారు. యాదాద్రి భునగిరి జిల్లా సివియర్ డిసబిలిటీ సొసైటీ ఆధ్వర్యంలో కత్తుల బాలక్రిష్ణ అధ్యక్షతన వాయిస్ ఆఫ్ స్పెషల్లీ అబ్లైడ్ పీపుల్స్ సహకారంతో పది మంది దివ్యాంగులకు సమకూర్చిన వాకర్స్, సంక కర్రలు, చేతి కర్రులును ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, సిలివేరు శ్రీనివాస్, శేఖర్‌రెడ్డి, శివకుమార్, రఘు, శంకర్ తదితరులున్నారు.



## గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### - గుమ్మల మోహన్‌రెడ్డి

*నల్లగొండటౌన్ ఆగస్ట్ 4 ప్రభాతవార్త*

గ్రామ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలు డిమాండ్ చేశారు. నల్లగొండ లోని ఎంపిడివో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయితీ కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారం కొరకు చేస్తున్న ధర్నాకుశు క్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30రోజులుగా పంచాయితీ కార్మికులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే గ్రామ పంచాయితీ కార్మికులను రెగ్యులర్ చేస్తుదని స్పష్టం చేశారు. ఎంపి కొమటిరెడ్డి ఇప్పటికే ఈ విషయమై కార్మికులతో మాట్లాడి పలుచోట్ల మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు. పంచాయితీ కార్మి కుల ఆందోళనలు పట్టించుకోకుండా ప్రభుత్వం మద్యం షాపులకు టెండర్లు నిర్వహిస్తుందని ధ్వజ మెత్తారు. వారికి కనీస వేతనం రూ.15వేలు



చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపిపి మనిమద్ది సుమన్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు నారి అయిలయ్య, చెన్నారం సర్పంచ్ ఉప్పునూతల వెంకన్న, బీరం కరుణాకర్‌రెడ్డి, దండెంపల్లి సరోజ, సత్యనారాయణ, అనిల్‌కుమార్, నవనీత, ఈశ్వర్, ఎల్లేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎంలపై ఓటర్లకు అవగాహన

*దేవరకొండ,4ఆగష్టు,ప్రభాతవార్త:*

రానున్నశాసన సభ ఎన్నికల నేపథ్యంలో ఈవిఎంల ద్వారా ఓటు హక్కును ఎలా వినియోగించుకోవాలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని దేవరకొండ మండల సమాఖ్య సిసి, ఓటర్ అవగాహన ఇన్చార్జ్ రమావత్ పర్మనాయక్ అన్నారు. శుక్రవారం పట్టణంలో 9వ వార్డు అంగన్వాడి కేంద్రం వద్ద ఈవిఎం, వివిప్యాట్‌ల ద్వారా ఓటు వేసేందుకు వాహనం ద్వారా ఓటర్లకు ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 13రోజులుగా నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో నేరుగా ఓటర్లవద్దకు వెళ్లి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వారికి గతంలో ఓటు వేసినవారికి సైతం ఈవిఎం ద్వారా ఓటు ఎలా వేయాలో చూపిస్తున్నామన్నారు. ఈ పద్దతిద్వారా ఎటు వేసే సమయంలో ఓటర్లు



ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈవిఎం సంచార వాహనాల ప్రదర్శన కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రదర్శన ద్వారా ఓటింగ్ శాతం పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు అచ్చయ్య, అంగన్వాడీ టీచర్ వినోద, ఓటర్లు పాల్గొన్నారు.

## ఎఎన్‌ఎంల అక్రమ అరెస్టుల పట్ల ఎఐటియుసి ఖండన

*నల్లగొండ అర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త*

నిత్యం ప్రజా ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా విధులు నిర్వహిస్తున్న తమకు న్యాయపరమైన హక్కులను కలి ్పంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు పద్దతిలో విధులు నిర్వహిస్తున్న ఎఎన్ ఎంలు శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమను వెళ్లనీయకుండా ప్రభుత్వం పోలీసులచే తమను అరెస్టు చేయడం అమానుషమని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి వైద్య సేవలందించిన ఎఎన్‌ఎంలకు ప్రభుత్వం అరెస్టులను బహుమానంగా ఇచ్చిందన్నారు. కాంట్రాక్టు పద్దతిలో 15 సంవత్స రాలుగా ఎఎన్‌ఎంలకు ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయా లని ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాటం చేస్తుంటే తమ పోరాటాన్ని పట్టించుకోకపోగా ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. గతంలో 30 శాతం వెయిటేజి ఉండగా ప్రస్తుత నోటిషికేషన్‌లో 20 శాతానికి కుదించిందని, వాస్తవానికి 40 శాతం వెయిటేజి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సెకండ్ ఎఎన్‌ఎంలను రెగ్యులర్ చేసే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన అమరోజు

*కట్టంగూర్, ఆగస్టు 4 ప్రభాతవార్త*



కట్టంగూర్ మండలం ముత్యాలమ్మ గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ అమరోజు నర్సింహా శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణలో ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు పెద్దఎత్తున ఆకర్షితులపై బిఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ఈసందర్భంగా అమరోజుకు ఎమ్మెల్యే చిరుమర్తి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పోగుల నర్సింహ, మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, పిఎసిఎస్ ఛైర్మన్ నూక సైదులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా హెల్పింగ్ హ్యాండ్స్

*దేవరకొండ,4ఆగష్టు,ప్రభాతవార్త:*



ఓ నిరుపేద కుటుంబానికి హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ అండగా నిలిచి ఆర్థిక,సహాయం,నిత్యావసర సరుకులు అందించారు. మండలంలోని కాచారం గ్రామానికి చెందిన కామేపల్లి వెంకటయ్య అనే నిరుపేద వ్యక్తి కూలీ పనులు చేసుకుంటూ తమ కటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వెంకటయ్య అనారోగ్యానికి గురిఅయ్యి ఇంటికే పరిమితమయ్యాడు. అతనికి ఎలాంటి ఆస్తులు, ఉండటానికి ఇల్లు కూడా లేదు. కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతన్న తరుణంలో హెల్పింగ్ హ్యాండ్ అసోసియేషన్ సభ్యులను సంప్రదించగా, వారి దుస్థితిని తెలుసుకుని అసోసియేషన్ సభ్యులు వెంకటయ్య వైద్య ఖర్చుల నిమిత్తం 10వేల రూపాయలు, 50కెజిల బియ్యం, నిత్యావసర సరుకులను శుక్రవారం వెంకటయ్య నివాసానికి వెళ్లి గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య కుటుంబ సభ్యులు హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు అన్వేష్‌రెడ్డి, కేస నరేష్, సాయిచంద్ర, అంజి, వెంకట్రాంరెడ్డి, గ్రామ పెద్దలు ముదిగొండ రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*కనగల్, ఆగస్టు 4 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింగ్ జగతయ్య(58) ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. పూర్తి వివరాలు తెలియరావాల్సి ఉంది.

## నల్లగొండ వార్త

## బిసి గురుకుల డిగ్రీ కళాశాలలో ఖాళీసీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

నాగార్జునసాగర్ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల డిగ్రీ కళా శాలలో 2023 24 విద్యా సంవత్సరానికి బిఏ, బికాం, బిఎస్సీ విభాగాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రవీంద్రచారి తెలిపారు. ఖాళీగా ఉన్న సీట్ల కొరకు విద్యార్థులు దోస్త్ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసికొని కళాశాలలో దరఖాస్తులు సమర్పించి నేరుగా అడ్మిషన్ పొందవచ్చని మరియు దోస్త్ రిజిస్ట్రేషన్ చివరి తేది ఈనెల 13వ తేది అని తెలిపారు. ఈ కళాశాలలో బాలురకు మాత్రమే అవకాశం కల్పిస్తున్నామని హాస్టల్ వసతి, భోజన సదుపాయాలు మరియు యూనిఫాంతో సహా అన్ని ఉచితంగా కల్పించి మెరుగైన విద్యనందిచబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇతర వివరాలకు సెల్ 8500884609 నెంబర్‌ను సంప్రదించగలరు.

## ఇచ్చిన హామీలన్ని నెరవేర్చాలి : ఎండి.యూసుఫ్ జానీ

*కేతేపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త:*

కెసిఆర్ రైతులకు పూర్తి రుణమాఫీ చేస్తా అని క్యాబినెట్ మీటింగ్‌లో ప్రకటించారు. 2018లో రుణమాఫీ చెస్తా అన్నారు. ఎలక్షన్ ముందు గెలిచి అధికారంలోకి వచ్చాక విడతల వారిగా ఐదేళ్ళు సాగదీసినారు. ఇప్పుడు లక్ష రూపాయలకు వడ్డీతో కలిపి ఇప్పుడు మీరు చేసే రుణమాఫీ వడ్డీ కిందికి పోతవి కాబట్టి ఎలక్షన్ ముందు ఇలాంటి పథకాల హడావుడి చేసి ఎలక్షన్ తర్వాత మొండిచెయి చూపుతారు. కాబట్టి 2018లో మీరిచ్చిన హామీ మేరకు లక్ష రూపాయలు అసలు వడ్డి కలిపి ఎంత అయిందో వడ్డీతో సహా రుణమాఫీ చేస్తేనే సంపూర్ణమ రుణమాఫీ అవుతుందని రైతులకు ఇట్టి రుణమాఫీ ఎలక్షన్ కన్నా ముందే కంప్లీట్ చేయాలి మరియు 2014, 2018లో మీరు ఇచ్చిన హామీలన్ని కూడా నెరవేర్చాలి అని టిపిసిసి ముస్లిం సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి. యూసుఫ్ జానీ డిమాండ్ చేశారు.

## ఈవిఎంలపై అవగాహన సదస్సు

*కనగల్, ఆగస్టు 4 ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నెల 4వ తేదీ నుండి 25వ తేదీ వరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు సీనియర్ అసిస్టెంట్ విఘ్నేశ్వర్‌రెడ్డి, ఎపిఎం బి. నరహరిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రోజూ రెండు గ్రామాల చొప్పున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రతి ఒక్కరికీ ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని వారు కోరారు.

## ఎస్ఐ లచ్చిరెడ్డిని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

*నాంపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త*

నాంపల్లి నూతన ఎస్ఐగా లచ్చిరెడ్డి ఉద్యోగ భాద్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం మండల ఎమ్మార్పీఎస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బుషిపాక శాంతికుమార్, ఉపాధ్యక్షులు జోగు యాదయ్య, ఎమా ర్పీఎస్ ప్రధాన కార్యదర్శి గ్యార కిరణ్, బుషిపాక నరేష్, అంబేద్కర్, ఊరుపక్క వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం కెసిఆర్

**చిట్యాల రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త**

రైతుబాంధవుడు సీఎం కెసిఆర్ అని సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, రైతు భరోసా సమితి గ్రామశాఖ అధ్యక్షుడు భీమిడి చిన్న వెంకటరెడ్డి, బిఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్ పేర్కొన్నారు. లక్షలోపు పంట రుణం మాఫీ చేస్తామని సీఎం కెసిఆర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గుండ్రాంపల్లి గ్రామంలోని రైతు వేదిక వద్ద పార్టీ నాయకులు, రైతులు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. సీఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతుందని, అందులో భాగంగానే లక్షలోపు రుణమాఫీ చేయడం హర్షణీయమన్నారు. రైతులు మాట్లాడుతూ ఇచ్చిన మాట నిల బెట్టుకున్న నాయకుడు కెసిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ ఎంపిటిసి కోయగూర నర్సింహ, మైనార్టీ విభాగం మండల అధ్యక్షుడు మహ్మద్ వాజిద్, వార్డు



సభ్యులు బొడిగె బాలరాజు, గోపగోని నర్సింహ, బుస్సు లింగస్వామి, మూలిగె వాణి లింగస్వామి, కోఆప్షన్ సభ్యులు బుస్సు భిక్షపతి, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి బొడిగె సాయికుమార్, సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్, కుంభం భాషయ్య, కుంభం కిష్టయ్య, జవాజీ శేఖర్, బడే రవి, అంతటి సత్తయ్య, అనంతుల నర్సింహ, మహ్మద్ బాబా, దోర్నాల లింగయ్య, రెడపాక రాములు, దయ్యాల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన వీరేశం

**చిట్యాల రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త**



మండల పరిధిలోని వెలిమినేడు గ్రామానికి చెందిన అంతటి వెంకట రమణ, కోమటి మురళి అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం గ్రామంలోని మృతుల నివాసాలకు వేర్వేరుగా వెళ్లి మృతదేహాలను సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గోలి యాదయ్య, బొంగోనిచెర్వు పంచాయితీ కార్యదర్శి గోలి మల్లేష్ తండ్రి గోలి యాదయ్యలు ఇటీవల మృతి చెందగా మృతుల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. పలువురు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం, దేవస్థాన మాజీ చైర్మన్ గోలి గణేష్, బిఆర్ఎస్ నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్, అంశాల సత్య నారాయణ, కర్నాటి అంజిరెడ్డి, అంతటి శోభరాజు, కర్నాటి మల్లారెడ్డి, ఏనుగు సుధాకర్‌రెడ్డి, దేశబోయిన మల్లేష్, మారగోని యాదయ్య, చెరుకు నాగరాజు, కూరాకుల సురేష్, సుధీర్, సంగప్ప, గుండెపూరి చంద్రయ్య, వట్టిపల్లి మల్లేష్, మాస శ్రీనివాస్, చెరుకు నరేష్, ఆరూరి నర్సింహ, చిరగోని శ్రీశైలం, కంచుకొమ్ముల శివ, అంశాల శ్రవణ్, గోలి నరేష్, బైకాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం విరాళాలు సేకరణ

**కేతేపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండల కేంద్రంలో సిపిఐయం పార్టీ ఆధ్వర్యంలో తుఫాన్ వరద బాధితుల కోసం విరాళాలు సేకరించడం జరిగింది. సిపిఐయం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్నవెంకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వరదలతో చనిపోయిన వారికి రూ. 20లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఇల్లు కూలిపోయిన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పాక్షికంతా నష్టపోయిన క్షతగాత్రులైన వారికి రూ. 10లక్షల సాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్ళి విరాళాలు సేకరించారు. విరాళాలు ఇచ్చిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ



కార్యక్రమానికి హాజరైనటువంటి వారిలో సిపిఐ ఎం పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ లూర్దు మారయ్య, రైతు సంఘం నాయకులు కోట లింగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కర్ర బాలయ్య, గోలి ఎల్లయ్య, ఆదిమల్ల నాగయ్య, వీరబోయిన పల్లయ్య, కర్ర సందీప్, చెరుకు రమణ మొదలగు వారు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల, ఆగస్టు 4 ప్రభాతవార్త**



మున్సిపాలిటీ లోని ఇందిరానగర్ కాలనీలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో చనిపోయిన వారి కుటుంబ సభ్యులను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మున్సిపాలిటీలోని 7వ వార్డు ఇందిరా నగర్ కాలనీకి చెందిన పాల గోపాల్ ఇటీవల కాలంలో మృతి చెందారు. గోపాల్ భార్య శంకరమ్మ, కుమారులు పాల శివకుమార్, పరమేష్, కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అదే వార్డులో ఇటీవల మృతి చెందిన పులిగిల్ల భిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మాజీ ఎంపిటిసి ఎద్దులపూరి కృష్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, బట్టు ఐలేష్, ఏర్పుల పరమేష్, నూతి అశోక్, జిట్టా భిక్షం, చిత్రగంటి శ్రీను, ఉప్పలపల్లి సైదులు, కొసనం అశోక్, చల్ల రాజు, జంపాల వెంకన్న, జిట్ట చిన్నస్వామి, గంటెపాక స్వామి, పాల భిక్షం, చిత్రగంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# యాదవ యుద్ధభేరిని

## విజయవంతం చేయాలి

**నార్కట్‌పల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త**

ఈ నెల 13న నార్కట్‌పల్లి పట్టణ కంద్రంలో నిర్వహించనున్న యాదవ యుద్ధభేరిని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ నోముల సైదులు, రాష్ట్ర కార్యదర్శి నోముల శేషు, జిల్లా సంఘం అధ్యక్షుడు మేకల యాదన్న యాదవ్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మండల యాదవ సంఘం నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నార్కట్‌పల్లి మండల విద్యావేత్తల సంఘం అధ్యక్షునిగా మట్టిపల్లి శ్రీనివాస్ యాదవ్‌ను , కార్యదర్శిగా గుర్రం సత్యం, ఉపాధ్యక్షునిగా మేడబోయిన నాగరాజులను నియమించినట్లు తెలిపి నియామకపత్రాలను అందజేశారు. నూతన కమిటి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తమ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర మరియు జిల్లా నాయకులకు శ్రీనివాస్ యాదవ్ మరియు కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, బొబ్బిలి గిరి, దుబ్బాక రాంమల్లేష్, నడింపల్లి నరేశ్, సురేశ్, మేడబోయిన కళ్యాణ్, యాదయ్య, కృష్ణయ్య, చొక్కయ్య తదితరులు పాల్గొన్నారు.




## నకిరేకల్ మున్సిపాలిటిలో సమస్యలు పరిష్కరించాలి

**నకిరేకల్, ఆగస్ట్ 04 ప్రభాతవార్త :**



నకిరేకల్ మున్సిపాలిటిలో సమస్యలు పరిష్కరించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు పల్ల శ్రీనుగౌడ్ కోరారు. నకిరేకల్‌లోని మున్సిపాలిటి కార్యాలయంలో మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ బాలాజికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. అర్హులైన వారికి పెన్షన్లు ఇవ్వాలని, పట్టణంలో వర్షం నీటితో మురుగు కాల్వలలో దోమలు ఉండి డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులతో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. పట్టణంలో కోతులు, పందులు, కుక్కలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ లైన్ వేశారని, ఏ ఒక్క వార్డులో మంచినీరు రావడం లేదన్నారు. అన్ని వార్డులలో మంచినీటిని సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్‌మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న, దళిత మోర్చ జిల్లా ఉపాధ్యాక్షుడు జిల్లా డాకయ్య, తాటికొండ రామూర్తి, పాలడుగు నగేష్, అప్పం అంజయ్య, నారగోని వెంకటేశ్వర్లు, గుర్రం నాగచంద్రు, సిగ్గిరెడ్డి శ్యామ్, పెండెం చంద్రమోహన్, జానయ్య, సీతా మోహన్, నవీన్, యాదగిరి, శరత్, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

**నకిరేకల్, ఆగస్ట్ 04 ప్రభాతవార్త :**



నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామానికి చెందిన చిర్రబోయిన ప్రవలిక, నకిరేకల్‌లోని 9వ వార్డుకు చెందిన షేక్ యాకుబ్ బికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం నకిరేకల్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చిరుమర్తి లింగయ్య పంపిణి చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ, మండల అధ్యక్షులు యల్లపురెడ్డి సైదిరెడ్డి, ప్రగడపు నవీన్‌రావు, ఎంపిటిసి బోయిళ్ళ కిషోర్, నాయకులు తదతరులు ఉన్నారు.

## మాయమైతున్న అంగడి స్థలం..రోడ్డెక్కుతున్న గొర్రె జీవాలు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి లో ప్రతి శుక్రవారం నిర్వహించే గొర్రెల మేకల సంత స్థలం అన్యాక్రాంతమవడమే కాకుండా గొర్రె జీవుల కొనుగోలు విక్రయాలకు సరైన స్థలం లేకపోవడమే కాకుండా వారికి కావలసిన వసతులు కూడా ఏర్పాటు చేయకుండా రహదారి వసూలు చేస్తున్నారని నల్లగొండ జిల్లా గొర్రె మేకల పెంపకం దారుల సంఘం కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నార్కట్‌పల్లి గొర్రెల అమ్మకం స్థలానికి మండలం నుండే కాకుండా జిల్లా రాష్ట్రాలనుండి కూడా అమ్మకం దారులు వస్తున్నారని, వారికి సరైన వసతులు ఏర్పాటు చేయకుండా రహదారి వసూల్ చేస్తున్నారని ,లక్షల ఆదాయాన్ని పొందుతున్నప్పటికీ కనీస మౌలిక వసతులైన పార్కింగ్, త్రాగునీరు, వంటివి కూడా ఏర్పాటు చేయకుండా రహదారి వసూలు చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెముదాల ఆనంద్ , రామలింగయ్య, అయిలయ్య, మల్లేష్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# తవ్విన కొద్ది కుప్పలు తెప్పలుగా అక్రమాలు వెలుగులోకి

- అధికారుల పూచికత్తుతో అనధికార గ్రామసభ రికార్డ్స్
- గ్రామపెద్ద, పంచాయితీ కార్యదర్శుల నిర్వాకంపై ఎంపిడివోకు ఫిర్యాదు
- సమగ్ర విచారణ జరపాలంటూ ఉపసర్పంచ్ పట్టు




**మునుగోడు ఆగస్ట్ 4 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర పంచాయితీరాజ్ చట్టం 2018 నిబంధనల ప్రకారం గ్రామపంచాయితీ పరిధిలో వివిధ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ పరిపాలన అభివృద్ధి పనులపై ప్రతి రెండు నెలలకు ఒకసారి పాలకవర్గానికి గ్రామ సర్పంచ్ ఆదేశాల మేరకు పంచాయితీ కార్యదర్శి ఎజెండా సమర్పించి గ్రామంలో దండోరా వేయించి జనావాసాల ప్రదేశాలలో నోటీసులు అతికించి గ్రామస్థుల సమక్షంలో గ్రామసభ పెట్టాల్సి ఉంటుంది. కానీ ఇందుకు భిన్నంగా ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు మండలపరిధిలోని చీకటిమామిడి గ్రామపంచాయితీలో దర్శనమిస్తుంది. ప్రభాతవార్త ప్రత్యేక కథనాలతో తవ్వినకొద్ది కుపప్పలు తెపప్పలుగా వెలుగులోకి వస్తున్న అక్రమాలు, మండలస్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పంచాయితీ కార్యదర్శి ఆటలు సాగుతున్నాయని, వామ్మో .. ఏం గ్రామపంచాయితీ.. అన్ని అక్రమాలే అంటూ గ్రామస్థులు అధికారులపై మండి పడుతున్నారు. గ్రామంలోని పలు సమస్యలపై 25నవంబర్ 22న గ్రామ పంచాయితీ పాలకవర్గానికి గ్రామసభ నిర్వహిస్తున్నట్లుగా ఎజెండా సమర్పించి గ్రామసభ నిర్వహించారు. ఆనాటి నుంచి నేటి వరకు గ్రామసభ నిర్వహించకుండా పాలక వర్గానికి ఎజెండా పంపించకుండా గ్రామ సభ నిర్వహించకున్నా.. నిర్వహించినట్లుగా గ్రామసభ మినిట్స్ రికార్డులను పంచాయితీ కార్యదర్శి రాయడంపై గ్రామంలో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశా లు పుష్కలంగా కనిపిస్తున్నాయి.

**కార్యదర్శి గ్రామస్డుడు మద్య జరిగిన ఫోన్ సంభాషణతో బయటపట్ట తతంగం..**

సంవత్సరం గడిచినా గ్రామంలో గ్రామసభ నిర్వహించకపోవడంతో గ్రామసర్పంచ్, పంచాయితీ కార్యదర్శి పంచాయితీరాజ్ చట్టం ప్రకారం 2018 నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని గ్రహించిన పంచాయితీ కార్యదర్శి అనధికారికంగా గ్రామసభ మినిట్స్ రిజిస్టర్‌లో సభ నిర్వహించినట్లుగా రాశారు. ఈ విషయం బయటకు పొక్కడంతో గ్రామస్థుల్లో ఒకరు పంచాయితీ కార్యదర్శితో ఫోన్‌లో సంభాషించగా అధికారుల సూచనలతోనే గ్రామ సభ మినిట్స్ రాశానని, ఒకసారి మనగ్రామానికి డిఎల్‌పివో విజిట్ చేయగా గ్రామసభ రిజిస్టర్లు ఖాళీగా ఉండటం గమనించారని, ఖాళీగా ఉండటం వలన సమస్యలు వస్తాయన్నారు. అందుకే గ్రామసభ మినిట్స్ రాసానని తెలపగా పోన్ సంభాషణ ఆడియా రికార్డు చేసి భద్రపరిచారు.

**సమగ్ర విచారణ జరపాలంటూ పట్టుబట్టిన ఉపసర్పంచ్ ..**

ఈ విషయమై గ్రామ సర్పంచ్, పంచాయితీ కార్యదర్శులపై మండల అభివృద్ధి అధికారి ఆర్.భాస్కర్‌కు గ్రామ ఉప సర ్పంచ్ ఎరుకొండ శ్రీనివాస్, పలువురు గ్రామస్థులు కలిసి గురువారం ఫిర్యాదు చేశారు. సమగ్ర విచారణ జరిపి అనధికారిక గ్రామసభ రికార్డులను రాసిన గ్రామ పంచాయితీ కార్యదర్శిపై అందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉప సర్పంచ్ పట్టుపట్టారు.



# అభివృద్ధి పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్



**ప్రభాతవార్త, ప్రతినిధి, నల్లగొండ:** పట్టణంలో నిర్మాణంలో ఐటి టవర్ పనులు వేగవంతం చేసి సెప్టెంబర్ రెండవ వారం నాటికి పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్లగొండ మున్సిపాలిటిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లిలోని అర్బన్ పార్కులో విస్తృతంగా మొక్కలు నాటాలన్నారు. ఇరిగేషన్ శాఖ వారితో చర్చించి నీరు నిలిచే చోట నీటికొలను లాగా ఏర్పాటు చేయాలన్నారు. మర్రిగూడ బైపాస్ జంక్షన్‌ను పరిశీలించి చౌరస్తాలోని పోల్ వద్ద చెడిపోయిన విగ్రహం స్థానంలో కొత్తడి ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న ప్లైఓవర్‌కు బడ్జెట్ ఎంత, ఎన్ని రోజులలో ఇది పూర్తవుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐటి టవర్ నిర్మాణంలో భాగంగా మౌలిక సదుపాయాలు కల్పన కోసం నీటి సౌకర్యం, విద్యుత్, ఇంటర్నెట్ కనెక్షన్లు వెంటనే, బస్‌బే ఐటి టవర్‌ను ఆనుకొని పాలిటెక్నిక్ కళాశాల వరకు కెనాల్‌ను సుందరీకరణ చేయాలని అన్నారు. అనంతరం బీట్ మార్కెట్‌లోని ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను పరిశీలించి నీటి సదుపాయం విద్యుత్ సౌకర్యం మొదలగు మౌలిక సౌకర్యాలు పూర్తి చేయాలన్నారు. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో పురపాలక శాఖ ద్వారా ఏర్పాటు చేసిన పట్టణ నిరాశ్రయుల వసతి కేంద్ర భవనంను కలెక్టర్ తనిఖీ చేశారు. డార్మిటరీ గదులు, టాయిలెట్‌లు పరిశీలించారు. పట్టణంలోని నిరాశ్రయులు ఎంత మంది ఉన్నారు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్‌పాటిల్, మున్సిపల్ కమీషనర్ డా.కె.వి రమణాచారి, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, మున్సిపల్ ఇంజనీర్‌లు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కి బిసి గురుకుల విద్యార్థి ఎంపిక

**నాగార్జునసాగర్, ఆగస్టు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థి ఎంపిక సాగర్ బిసి స్కూల్‌కు చెందిన సురేష్ ఇటీవల నల్లగొండలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రన్నింగ్ విభాగంలో 400మీటర్ల విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నాడు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీకాంత్ పాఠశాల సూపరిండెంట్ నరేందర్‌రెడ్డి, పిడి జ్యోతి, పిఈటి నరసింహా జానకిరామ్ తదితరులు అభినందించారు.



## నర్సరీని తనిఖీ చేసిన జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



**మోటకొండూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి నర్సరీని పరిశీలించారు. రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎండీవో వీరస్వామి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన పోలీసులు

ఒక కర్ర,రెండు మొబైలు ఫోన్లు స్వాధీనం.



**సూర్యాపేట,,క్రైమ్ జనవరి 04,ప్రభాతవార్త:** సహజ మరణంగా చిత్రీకరించిన కేసును హత్య గా ఛేదించి,నిందితులను అరెస్ట్ చేసిన సూర్యాపేట పట్టణ పోలీసులు.1) కంచి లింగరాజు జీ రాజు, తండ్రి రామచంద్రయ్య, వయస్సు32 సంఖిలు,, , సూర్యాపేట టౌన్,2) షేక్ సత్తార్, తండ్రి: అబ్దుల్ ఖాదర్, వయస్సు: 35, ', సూర్యాపేట టౌన్‌మృతుని వివరాలు పొనుగోటి శ్రీనివాస్ రావు జీ శ్రీనివాస్, తండ్రి: భుజంగరావు, వయస్సు 43, , ఈస్తాలపురం గ్రామం, ఆత్మకూర్.ఎస్ మండలం, మొదటి నిందితుడు లింగరాజు తన తోడల్లుడు (మృతుడు) పోనుగోటి శ్రీనివాస్ , గరిగంటి లక్ష్మయ్యలు కలిసి అంజనాపూరి జంక్షన్ వద్ద లక్ష్మణ్ వాటర్ సర్వీసింగ్ పాయింట్ పేరుతో నెలకొల్పి గత సంవత్సరన్నర కాలంనుండి ముగ్గురు కలిసి నడుపుకుంటున్నారు. తేదీ 24-07-2023 న నిందితుడు లింగరాజు లేని సమయంలోమృతుడు శ్రీనివాస్ వాటర్ సర్వీసింగ్ పాయింట్ లో గల తన వాటాను లక్ష్మయ్యకు అమ్మినాడు. అదే రోజు సాయంత్రంనిందితుడు లింగరాజు సర్వీసింగ్ సెంటర్ వద్దకు రాగా మృతుడు శ్రీనివాస్ వాటా అమ్మిన విషయం తెలుసుకొని అతన్నిగట్టిగా మందలించి చేతులతో కొట్టి వెళ్ళినాడు. మరలా రాత్రి 9 గంటల సమయంలో వచ్చి తన స్నేహితుడైన రెండవ నిందితుడు షేక్ సత్తార్ కు ఫోన్ చేసి త్వరగా అక్కడకు రమ్మని వచ్చిన తరువాత ఇద్దరు కలిసి స్నానంచేస్తున్న శ్రీనివాస్ ను పక్కకు తీసుకొని వెళ్ళి కొట్టి అక్కడే చెరువు దగ్గర ఉన్న రూమ్ లో బంధించుటకు ప్రయత్నిస్తూలింగరాజు, శ్రీనివాస్ తలపై కర్రతో కొట్టి మరియు తలను గోడకు గట్టిగా కొట్టగా స్పృహ తప్పి పడిపోయినాడు. వెంటనేఇద్దరు కలిసి చెరువు దగ్గరకు ఈడ్చుకుంటూ వెళ్ళి చెరువులో పడవేసినారు. అంతటితో ఆగక లింగరాజు నీళ్ళలోకి దిగిమృతుడు శ్రీనివాస్ ను కాళ్లతో తొక్కి పెట్టి చంపగా సత్తార్ రెండు బండ రాళ్ళను తెచ్చి శరీరంపై పెట్టి వచ్చినారు. అట్టిమృతుని శవం తేది 27-07-2023 నా సాయంత్రం నీళ్ళలో పైకి తేలగా పోలీసు వారికి సమాచారం రాగా వెళ్ళి బయటకుతీసి గుర్తుతెలియని శవంగా పోలీసువారు అనుమానాస్పద మరణంగా కేసు నమోదు చేసి శవ పరీక్ష జరిపించి విచారణప్రారంభించినారు. పోలీసు విచారణలో పైన తెలిపిన ఇద్దరు నిందితులు మృతున్ని చంపి అట్టి విషయం బయటకురాకుండా ప్రమాదవశాత్తు నీటిలో పడి చనిపోయినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేస్తుండగా పోలీసువారు చాక చక్యంగాఛేదించినారు. మృతుని భార్య ఉమ శవం యొక్క ఆనవాళ్ళు చూసి గుర్తు పట్టి అట్టి శవం తన భర్త పోనుగోటి శ్రీనివాస్‌ది అని దృవీకరించినది. ఈరోజు ఉదయం పక్కా సమాచారం మేరకు వాటర్ సర్వీసింగ్ పాయింట్ వద్ద ఇద్దరునిందితులను పట్టుబడి చేసి వారి వద్ద నుండి రెండు మొబైల్ లను స్వాధీన పర్చుకోవటం జరిగినది.ఇట్టి కేసును ఛేదించినవారి వివరాలు :పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీ జి. రాజ శేఖర్, పట్టణ శీఐ లు వై. సైదులు, యస్.కె యాకూబ్, మహేంద్రనాధ్ మరియుహెడ్ కానిస్టేబుల్స్ కృష్ణ, కరుణాకర్, వీరయ్య, శ్రీ రాములు కానిస్టేబుల్స్ సైదులు, ఆనంద్, బజార్, మధు లనుడియస్పీ గారు అభినందించినారు.ఈ సమావేశం నందు డిఎస్పి గి.నాగభూషణం గారు, సూర్యాపేట పట్టణ సీఐ రాజశేఖర్‌గారు, సూర్యాపేట పట్టణ ఎస్ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హరినామ సంకీర్తనలతో మారుమ్రోగిన యాదాద్రి ఆలయం





– తెలంగాణ నలుమూలల నుంచి తరలివచ్చిన భజన మండలి కళాకారులు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త :** అన్నమయ్య కళాక్షేత్ర తిరుపతి పీఠాధిపతి విజయ శంకర స్వామి ఆశీస్సులతో తెలంగాణ జానపద వృత్తి కళాకారుల సంఘం పిలుపుమేరకు శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాల భజన బృందాలను లెటర్‌ల ద్వారా పిలవడంతో రాష్ట్ర నలుమూలల నుంచి ఆయా గ్రామాల భజన బృందాలు యాదాద్రి శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి ఆలయానికి శుక్రవారం తరలివచ్చారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడుతూ.. తిరుపతి తరహాలో యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో కూడా ప్రతిరోజు 24 గంటల పాటు అఖండ హరినామ సంకీర్తన చేయుటకు వీలుగా అంతేకాకుండా ఈ సంకీర్తనలో పాల్గొనే భజన బృందాల సౌకర్యాలు, భోజన వసతులు, సదుపాయాలపై తిరుపతి తరహాలో సదుపాయాలు కల్పించే విధంగా యాదాద్రి ఆలయ అధికారులు కోరడం కోసం వీరందరిని ఆహ్వానించినట్టుగా తెలిపారు. ఈ విషయంపై ఆలయ అధికారులు స్పందించగా ఏఈఓ రఘు ఆ భక్తులతో మాట్లాడుతూ.. ఈ అఖండ హరినామ సంకీర్తన విషయమైపై అధికారులకు తెలియజేస్తామని, ప్రస్తుతం ఈ శ్రావణమాసంలో ఆలయ ప్రాంతంలో ప్రతిరోజు 24 గంటలపాటు అఖండ హరినామ సంకీర్తన చేయుటకు ఆలయ అధికారులు ఒప్పుకున్నారని, దానికి అనుగుణ:గా ఈ శుక్రవారం ఆలయ పరిధిలోకి వచ్చిన పలు గ్రామాల భజన మండలి కళాకారుల వివరాలు, వారి ఫోన్ నెంబర్లు పూర్తిగా ఆలయ కార్యాలయంలో ఇచ్చిన వారిని ఈ శ్రావణమాసం రోజుకు 6 గ్రూపులు 150 మందిని ఆహ్వానించి వారితో 24/7 ఉదయం నుంచి సాయంత్రం వరకు అఖండ హరినామ సంకీర్తన చేపిస్తూ వారికి భోజన వసతులలో పాటు అన్ని సదుపాయాలు యాదాద్రి ఆలయం భరిస్తుందని తెలపడంతో ఇవే క్రమంలో పై అధికారులు ఒప్పుకుంటే ప్రతిరోజు జరిపే అవకాశం ఉంటుందని తెలిపారు. దీంతో వచ్చిన భజన బృందాలు సంతోషం వ్యక్తం చేశారు. వారి వారి వివరాలను ఆలయ కార్యాలయంలో ఇవ్వాల్సిందిగా ఆలయ అధికారులు తెలిపారు.








# నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువలు ప్రారంభమై నేటికి 57 సంవత్సరాలు





**నాగార్జునసాగర్, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఆగస్టు 4వ తేది, 1967 సంవత్సరంలో తొలిసారిగా నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాలువకు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా కుడి కాలువ వివరాలు తెలుసుకుందాం ఆంధ్ర తెలంగాణ ప్రజలంతా ఆధునిక దేవాలయం పిలుచుకునే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి రైతన్నలకు, కుడి, ఎడమ కాల్వల ద్వారా ప్రజలకు నీరు అందించటం అనే ప్రక్రియ మొదలయ్యి నేటికి 56 సంవత్సరాలు పూర్తి 57 సంవత్సరంలోకి అడుగు. 1967 ఆగస్టు 4న సాగర్ ప్రాజెక్టు నుండి మనకు కుడి కాల్వ నుండి నీరు విడుదల అయ్యాయి. సాగర్ నీరు రాకతో పల్నాడు ప్రాంతంలో చాలా ఏరియాలు, గుంటూరు, కృష్ణా జిల్లాలకు ఎంతో మేలు జరిగింది. ఆధునిక దేవాలయంగా భావించే నాగార్జునసాగర్ పూర్తి అయ్యి మన కుడి కాల్వ (పెద్ద కాల్వ)కు నీరు విడుదల చేసి నేటికి 54 సంవత్సరాలు. డిసెంబర్ 10వ తేది 1955లో ఆనాటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చేతుల మీదుగా ప్రాజెక్టు నిర్మాణ శంకుస్థాపన జరిగి 1967వ సంవత్సరానికి పూర్తి అయినది. 1967 ఆగస్టు 4న నాటి ప్రధాని ఇందిరా గాంధీ కుడికాలువకు నీటిని విడుదల చేసి జాతికి అంకితం చేశారు. ఇంజనీరు కె.యల్.రావు అద్భుత ఆలోచనకు రూపం నాగార్జునసాగర్ ఆనకట్ట. మాచర్లకు 25కి.మీ. దూరంలో ఉంది. మన పల్నాడు ప్రాంతం మాచర్ల వైపు వచ్చే నాగార్జునసాగర్ నీరు జవహర్ కెనాల్ (కుడికాల్వ) అని నామకరణం చేశారు. ఎడమ కాల్వ... (లాల్ బహదూర్‌కాలువ): నాగార్జునసాగర్ జలాశయమునకు పూర్తిగా ఎడమ కొన నుండి ప్రారంభమయ్యే ఎడమ కాలువకే లాల్ బహదూర్ కాలువ అని నామకరణం చేయడం జరిగింది. ఈ ప్రవాహం తెలంగాణ ప్రాంతంకు వెళ్తుంది. నాగార్జునసాగర్, భారతదేశంలోని ప్రముఖ బౌద్ధ కేంద్రాలు ఒకటి. నాగార్జునసాగర్ హైద్రాబాద్ సమీపంలో సందర్శిచండానికి అత్యంత ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాలలో ఒకటి మరియు హైద్రాబాద్ నగరం నుంచి నుండి వచ్చే పర్యాటకులకు ఉత్తమ వారాంతపు విహార విడిది నాగార్జునసాగర్.

**చరిత్ర:** విజయపురి అని ఈ ప్రాంతాన్ని పురాతన రోజుల్లో పలిచేవారు. ఇక్ష్వాక చక్రవర్తులు విజయపురిని రాజధాన చేసుకొని క్రీ.శ 2,3 శతాబ్ధంలోనే పరిపాలించారు. ఆచార్య నాగార్జునుడు ఆరోజుల్లోనే ఇక్కడ నాగార్జున విశ్వవిద్యాలయం స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు దాదాపు 5లక్షల విద్యార్థులకు ప్రతి సంవత్సరం విద్యాభోదన చేసేవారట. ఇది అపారమైన పురావస్తు ప్రాముఖ్యత కలిగిన ఈ ప్రాంతం 3వ శతాబ్దం ఏడి కాలంలో భారతదేశంలో బౌద్ధబోధనలు ప్రచారం కేంద్రంగా ఆరోజుల్లోనే ఖ్యాతి కెక్కింది. విజయపురి సౌత్ ప్రాంత వాసులు పక్కనే ప్రాజెక్టు ఉన్నను నీటి ఇబ్బందులు పడుతుండటం మరియు క్రీ.శ 3వ శతాబ్దంతోనే రాజధానిగా వెలుగొందిన విజయపురి నేడు విజయపురి సౌత్,నార్త్ పిలవబడుతుంది. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ఈప్రాంతంలో నాగార్జున విశ్వవిద్యాలయం నిర్మించ ప్రతిపాదన వచ్చినప్పటికి వేరే ప్రాంత నాయకుల ప్రోద్బలం వలన గుంటూరు ప్రాంతానికి మనకు చాలా దూరంగా తరలిపోయి, ఒకప్పుడు ప్రపంచ దేశాల విద్యార్థులు వచ్చి విద్య అభ్యసించిన ప్రాంతంలో సరైన విద్యాలయాలు లేక దూరంగా 150 లేక 200 కిలోమీటర్ల దూరం పోయి పల్నాడు వాసులు విద్యనభ్యసించవలసిన పరిస్థితి ఉంది. ఈ ప్రాంతంలో ఉన్న అద్భుత టూరిజం, చారిత్రక సంపద, అధ్యాత్మిక ప్రసిద్ధ ఆలయాలను అభివృద్ధి చేస్తే భారత దేశంలో ఒక గొప్ప టూరిజం హబ్‌గా నిలుస్తుంది. తెలంగాణ ప్రభుత్వం బుద్ధవనాన్ని నిర్మించి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచింది.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్ ఎస్ వెంకట్రావు



**సూర్యాపేట,టౌన్ జనవరి 04,ప్రభాతవార్త:** వర్షాకాలంలో వర్షాలు పడినప్పుడు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మండల వైద్యాధికారులతో జరిపిన సమీక్షలో గౌరవ జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు సూచించారు. వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆహారంలో తాజా కూరగాయలు, ఆకుకూరలు ఉపయోగించుకోవాలని, కాచి చల్లార్చిన నీరు తాగాలనీ, దోమలు ప్రబలకుండా పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడుకోవాలని సూచించారు. జ్వరం వచ్చినట్లయితే వెంటనే సంబంధిత మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలన్నారు. పాము కాటు, తేలుకాటు విరుగుడు మందులతో పాటు అన్ని రకాల మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. దుర్బలమైన ప్రదేశాలలో దోమ గుడ్లు పెరగకుండా ఫాగింగ్ మరియు స్ప్రేయింగ్ చేయించాలని సూచించారు.పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్లో ఉండే విద్యార్థులలో కండ్ల కలక వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కళ్ళకలక వచ్చినవారు తోటి విద్యార్థులతో జాగ్రత్తగా మెలగాలని, చేతి రుమాలు, టవలు, దుప్పటి మొదలైనవి తోటి వారితో పంచుకోరాదన్నారు. తరచుగా చేతులు శుభ్రం చేసుకోవాలని, కరచాలనాలు మానుకోవాలని సూచించారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ప్రతిరోజు ఒక స్కూల్ లేదా హాస్టల్ను సందర్శించి కంటి పరీక్షలు చేయాలని, ఖీఃళీఐ టీములు కంటి పరీక్షలకు రోజు రెండు క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కడైనా ఎక్కువమందిలో కండ్ల కలక ఉన్నట్టు గుర్తించినట్లయితే, జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలన్నారు. దీనికి సంబంధించిన చుక్కల మందులు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రజలందరూ వైద్య సిబ్బందికి సహకరించాలని తెలిపారు.

## తాటికోల్‌కు పల్లె దవాఖానా మంజూరు చేయాలి

మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే రవీంద్రకుమార్



**దేవరకొండ,4ఆగష్టు,ప్రభాతవార్త:** మండలంలోని తాటికోల్ గ్రామానికి పల్లె దవాఖానా మంజూరు చేయాలని శుక్రవారం హైద్రాబాద్‌లో మంత్రి హరీష్‌రావును దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు. దేవరకొండ మండలానికి తాటికోల్ గ్రామం 10కిలోమీటర్ల దూరంలో ఉన్నదని, అంతేకాకుండా మేజర్ గ్రామ పంచాయతీ చుట్టూ 10 గ్రామ పంచాయతీలు ఉన్నాయని,ఆరోగ్య పరంగా దేవరకొండకు రావాలంటే ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,తాటికోల్‌కు పల్లె దవాఖానా మంజూరు చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మంత్రికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించి దవాఖానాను మంజూరు చేయించాలని కోరారు. స్పందించిన మంత్రి దవాఖానాను మంజూరు చేస్తానని హామి ఇచ్చి నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్‌గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, తదితరులు ఉన్నారు.

## మోడీ, అమిత్‌షా లవి కుట్ర పూరిత రాజకీయాలు ..

రాంరెడ్డి దామోదర్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు..

**సూర్యాపేట,టౌన్ జనవరి 04,ప్రభాతవార్త:** పరువు నష్టం కేసులో సుప్రీం కోర్టు తీర్పు కేంద్ర ప్రభుత్వానికి చెంప పెట్టు అని, ఇట్లాంటి కేసులలో రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించటం భారత దేశ రాజకీయ చరిత్రలో ప్రధమమని, విద్వేష రాజకీయాలు మోడీ, అమిత్ షా లకు వెన్నతో పెట్టిన విద్యలని, భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ గారికి, కాంగ్రెస్ పార్టీ కీ దేశ ప్రజలలో బలం పెరగటంతో ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని, రాహుల్ గాంధీ ని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేసి, ఇల్లు ఖాళీ చేయించి అమానుషంగా ప్రవర్తిం చారని, అయినా కూడా విజ్ఞత గల రాహుల్ గాంధీ సంయమనం పాటించి, ప్రజా స్వామ్య బద్దంగా సుప్రీం కోర్టును ఆశ్రయించి విజయం సాధించారని, ఈరోజు సుప్రీం కోర్టు క్రింది కోర్టు విధించిన శిక్షపై స్టే విధించడం చెడు పై మంచి సాధించిన విజయమని, దేశ ప్రజలతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు ఇట్టి తీర్పు కోసమే ఎదురు చూశారని, సత్యమే వ జయతే అనే నానుడి కి ఇట్టి తీర్పు నిలువెత్తు నిదర్శనమని తెలియ చేస్తూ ప్రజాస్వామ్య బద్దంగా తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు కు రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ కేసులపై దౌర్యంగా పోరాడుతాం

మిర్యాలగూడ రూరల్, అగస్టు 4 ప్రభాతవార్త

అధికార పార్టీ చేస్తున్న అగడాల వలన కాంగ్రెస్ పార్టీ వెనకడుగు వేసేది లేదని,వారు పెట్టె అక్రమ కేసులను దౌర్యంగా పోరాడి ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని మిర్యాలగూడ మున్సిపల్‌ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామంలో నాణ్యత కలిగిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని కూల్చి అదే స్థలంలో వైద్య అరోగ్య కేంద్రాన్ని నిర్మించాలనుకుంటున్న అధికారపార్టీకి చెందిన సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్‌ను ప్రశ్నించిన మాజీ సర్పంచ్ గుండు నరేందర్‌గౌడ్‌పై దాడి చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో అక్రమ కేసును బనాయించడాన్ని నిరసిస్తూ తక్కెళ్లపాడ్‌లోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సుమారు 70మంది పిల్లలు కలిగిన అంగన్‌వాడీ భవనాన్ని ఎలాంటి ప్రత్యామ్నాయం చూపకుండా కూల్చాలనుకోవడం శోచనీయమన్నారు. వాస్తవానికి అసుపత్రి నిర్మాణం కోసం ఎమ్మెల్యే శంకుస్థాపన చేసిన స్థలాన్ని వదిలిపెట్టి చక్కగా నడుస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని కూల్చడం సరైంది కాదన్నారు. మంచిస్థితిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని కూల్చడంతో అందులో ఉన్న విద్యార్థులు ఎక్కడ చదువుకోవాలి అని ప్రశ్నించారు. దీనిని ప్రశ్నించేందుకు వెళ్లిన నరేందర్‌గౌడ్‌పై అమానుషంగా దాడి చేయడమే కాకుండా తప్పుడు కేసులు బనాయిస్తూ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. నరేందర్‌గౌడ్‌పై సదరు అధికార పార్టీకి చెందిన సర్పంచ్



బిక్షంగౌడ్ భార్య సంబంధిత పోలీస్ అధికారికి ఫోన్ చేసి ఫిర్యాదు తీసుకోవద్దని చెప్పడంతో పాటు అతడిని నిర్బందించాలని చెప్పడం జరిగిందన్నారు. ఇది తెలియక నరేందర్‌గౌడ్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్తే అతని ఫిర్యాదును తీసుకోకుండా అతన్ని స్టేషన్లోనే కూర్చోవాలని బెదిరిస్తుండడంతో భయపడి పోలీస్ స్టేషన్లో తనకు పోలీసుల నుండి ప్రాణహాని ఉందని అక్కడి నుండి కనిపించకుండా పోయాడన్నారు. రాత్రి వరకు నరేందర్‌గౌడ్ ఇంటికి చేరుకోకపోవడంతో భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు తమకు సమాచారం అందిస్తే వారిని పరామర్శించడం కోసం వచ్చినట్లు తెలిపారు. అధికార పార్టీ అక్రమాలు ప్రజలు భరించే ఓపిక పోయిందని, రానున్న ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్మడబోయిన అర్జున్, సిద్దునాయక్, వెంకన్న, చిలుకూరి బాలున్నారు.

# శిథిలావస్థకు చేరిన పాఠశాల కూల్చివేత

మిర్యాలగూడ రూరల్, అగస్టు 4 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్‌లో అధికారులు శిథిలావస్థకు చేరిన పాఠశాల స్థానంలో అసుపత్రిని నిర్మించాలని చెప్పడంతో తాము భవనం కూల్చివేత పనులను ప్రారంభించామని తక్కెళ్లపాడ్ సర్పంచ్ చౌగాని బిక్షంగౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ అధికారుల అదేశాల మేరకు గత 40ఏళ్ల క్రితం నిర్మించిన పాఠశాల భవనాన్ని కూల్చి అక్కడ అసుపత్రిని నిర్మించడంతో గ్రామ మధ్యలో అన్ని రకాల వసతులు అందుబాటులో వైద్యం లభిస్తుందనే ఒక ఉద్దేశంతో తాము నిర్మాణ పనులను చేపట్టామన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని, కేవలం గ్రామాభివృద్ధిలో భాగంగానే నిర్మాణం తలపెట్టామన్నారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రం భవనం లేకపోవడంతో తాత్కాలికంగా ఈ పాఠశాలలో తరగతులను అంగన్‌వాడీ కేంద్రం వాళ్లు నిర్వహిస్తున్నారు. ఈ విషయం తెలియక మాజీ సర్పంచ్ నరేందర్‌గౌడ్ భవన కూల్చివేతను నిలిపివేసేందుకు రావడంతో పాటు దానీ సమీపంలో ఉన్న తమ ఇంటిపై దుర్భాషలాడుతూ తన భార్యను చెప్పరాని మాటలతో అసభ్యంగా మాట్లాడారన్నారు. వెంటనే తమ కుటుంబ



సభ్యులు పోన్ ద్వారా తనకు సమాచారం అందిస్తే పోలీసుల సహకారాన్ని కోరామన్నారు. అదే సమయంలో నరేందర్‌గౌడ్ ఫిర్యాదు చేయడానికి పోలీస్‌స్టేషన్ రావడం, అ సమయంలోనే పోలీస్‌స్టేషన్‌లో మేము కూడా ఉండడం చూసి తన బండారం ఎక్కడ బయటపడుతుందో నేమో అని భయపడి పోలీసులకు చిక్కకుండా, కావాలని మమ్మల్ని ఇబ్బందులకు గురి చేసేందుకు డ్రామా అడుతున్నాని తెలిపారు. గతంలో నరేందర్ సర్పంచ్‌గా ఉన్నప్పుడు ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ప్రస్తుత సర్పంచ్ కాలంలో జరుగుతున్న అభివృద్దిని చూసి ఓర్వలేక మతిభ్రమించి తమపై నిరాదారమైన అరోపణలు చేయడం భాదాకరమన్నారు వైస్‌ఎంపిపి అమరావతి సైదులు, చౌగాని సతీష్, సిపిఎం నాయకులు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## వైన్స్‌షాపులకు 18లోగా దరఖాస్తులు చేసుకోవాలి

మిర్యాలగూడ క్రైం, అగస్టు 3 ప్రభాతవార్త

మిర్యాలగూడ ప్రొహిబిషన్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో గల 5 మండలాల్లో వైన్స్‌ల ఏర్పాటుకు టెండర్ దరఖాస్తులు అందుబాటులో ఉంచినట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ ఎల్.మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం అయన మాట్లాడుతూ మిర్యాలగూడ, మాడ్గులపల్లి, అడవిదేవులపల్లి, వేములపల్లి, దామరచర్ల మండలాల పరిధిలో మొత్తం 26 వైన్స్‌షాపులకు 2023-2025 సంవత్సరాలకు లాటరీ విధానంలో టెండర్లు అహ్వానిస్తున్నట్లు తెలిపారు. అసక్తి ఉన్న వారు ఈనెల 18 వరకు దరఖాస్తు చేసుకోవాలని సిఐ కోరారు. మిర్యాలగూడ మండలంలో గౌడ కులస్తులకు -04, ఎస్‌సిలకు-1, అడవిదేవులపల్లి-లో గౌడలకు 1చొప్పున వైన్స్‌లు రిజర్వేషన్ కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐలు డి.రామకృష్ణ, వై.లావణ్య, ఎస్‌కె ఫర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఎన్ఎంల ముందస్తు అరెస్ట్

మిర్యాలగూడ క్రైం, అగస్టు 4 ప్రభాతవార్త

అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఎఎన్ఎంలను శుక్రవారం మిర్యాలగూడ టూటౌన్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఉద్యోగాల రెగ్యుర్ కోరుతూ సెకండ్ ఏఎన్ఎంలు డైరెక్టర్ అఫ్‌మెడికల్ ఎడ్యుకేషన్, కోఠి వద్ద రాష్ట్ర వ్యాప్త ధర్నాకు పిలుపునిచ్చారు. ధర్నా పిలుపు నేపథ్యంలో పోలీసులు ఎక్కడికక్కడ ఏఎన్ఎంలను ముందస్తు అరెస్ట్ చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు.

## .బిక్షాటన చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది

మిర్యాలగూడ రూరల్, అగస్టు 4 ప్రభాతవార్త



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం పట్టణంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మెకు పలువురు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జిపి యూనియన్ నాయకులు అనూక్,జటావత్ సైదానాయక్, రావులపాటి శివలు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు 30 రోజులుగా ప్రజాస్వామ్య పద్దతిలో శాంయుతంగా సమ్మె చేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య దోరణిని విడనాడి సమ్మె విరమణకు కృషి చేయాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానంతో పంచాయతీ కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరినీ క్రమబద్దీకరణించాలని, ప్రత్యేక గ్రాండ్ ద్వారా వేతనాలను అందించాలన్నారు. జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించి వేతనాలతో పాటు ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, శోభన్‌బాబు, బుచ్చయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మట్టయ్య, బిక్షం, కోటయ్య, శ్రీను, సరస్వతి, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లు రువ్విన కేసులో ఇద్దరు అరెస్ట్

మిర్యాలగూడ క్రైం, అగస్టు 4 ప్రభాతవార్త

వందేభారత్ రైలుపై రాళ్లతో దాడి ఘటనలో ఇద్దరు నింతులను అరెస్ట్ చేసినట్లు రైల్వే పోలీసులు శుక్రవారం తెలిపారు. మధ్యప్రదేశ్‌కు చెందిన మనోజ్, యశ్వంత్‌మీనాలు ప్రైవేట్ సిగ్నలింక్ కంపెనీలో లేబర్‌గా పనిచేస్తున్నారు. రాత్రి భోజనం తర్వాత ఎఫ్‌సిఐ సమీపంలో రైల్వే ట్రాక్‌పైకి వెళ్లి నంబర్ 115/5 కిలోమీటర్ వద్ద రాళ్లు విసరడం పోటీ పెట్టుకొని మెయిన్ ట్రాక్‌పై వెళ్తున్న వందేభారత్ రైలుపైకి రాళ్లు విసిరారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి అర్పిఎఫ్ పోలీసులు విచారణ జరిపి మనోజ్, యశ్వంత్‌మీనాలపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.




## పౌష్టికాహారంతోనే పండంటి బిడ్డకు జన్మ

త్రిపురారం,4ఆగష్టు,ప్రభాతవార్త:



గర్భిణీలు బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకుంటేనే పండంటి బిడ్డకు జన్మనిస్తారని పెద్దదేవులపల్లి వైద్యాధికారిణి ప్రియాంక అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణి స్త్రీలకు బలవర్థకమైన పోషకవిలువలతో కూడిన ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ ఫరీదాబేగం మాట్లాడుతూ జిల్లా పరిపాలనాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం త్రిపురారం,పెద్ద దేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యపరీక్షలకొరకు వచ్చిన గర్భిణీస్త్రీలతో పోషకవిలువలు గల బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డకు శిశువులకు జన్మనివ్వాలని అన్నారు. శిశువులు,గర్భిణీస్త్రీలు,బాలింతలు,కిశోరబాలికలు, అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ముబాసిరాజొద్దిన్,సిహెచ్ఓ తావునాయక్,హెల్త్ సూపర్వైజర్లు లలితకుమారి,ధనమ్మ, అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, పర్విన్‌బేగం, శైలజ,ఎల్లేశ్వరి, సరిత ఆశాకార్యకర్తలు సలీమా, అశ్విని, సైదమ్మ, కృష్ణకుమారి, ,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల శ్రమ దోపిడిని నివారించాలి

త్రిపురారం,4ఆగష్టు,ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీలో పారిశుధ్యం,త్రాగునీరు తదితర విధులు నిర్వర్తిస్తున్న పంచాయతీ కార్మికులకు సమయపాలన లేకుండా శ్రమదోపిడీ చేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి ధైద శ్రీను అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శిభిరాన్ని శుక్రవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా రైతుకూలి సంఘం నాయకులు కొప్పు వెంకన్నతో కలిసి మాట్లాడుతూ సమ్మెవల్ల గ్రామాలలో చెత్తచెదారం పేరుకుపోయాయని, మల్టీపర్పస్ విధానంతో కార్మికులతో రోజుకు 12నుండి 15గంటలు పని చేయించుకుంటున్నారని,వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,వారి న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారానికి ప్రభుత్వం చొరవచూపాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు పోలె సాంబయ్య, సిపిఎం నాయకులు గోగుల ఇద్దయ్య, ఎస్‌కె జానీ, భిక్షం,పంచాయతీ కార్మిక సంఘం నాయకులు ముత్తమ్మ, మేకల సైదులు, చింతకుంట్ల వెంకన్న, నాగయ్య, భద్రమ్మ, శీను,తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత వ్యవసాయంతో సత్ఫలితాలు

త్రిపురారం,4ఆగష్టు,ప్రభాతవార్త:

రైతులు ఒకే పంట విధానాన్ని విడనాడి సమీకృత వ్యవసాయంతో సత్ఫలితాలు పొందవచ్చని దక్షిణ తెలంగాణ మండలి సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ ఎం.మల్లారెడ్డి అన్నారు. మండలంలోని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం సమీకృత వ్యవసాయ విధానంపై నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని,పంటల ఎంపిక ,మార్పిడితో పాటు ఒకే వ్యవసాయ క్షేత్రంలో సమీకృత వ్యవసాయం చేయాలన్నారు. దీంతో ఆహార,ఆర్థిక, పోషక భద్రత లభిస్తుందన్నారు. అనంతరం నాబార్డు డిడిఎం సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రత్తవేత్తలు ,అధికారుల సూచనలు పాటించి సాంకేతిక సహాయాన్ని వినియోగించుకుని తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫలసాయం పొందే పద్ధతులను అవలంభించాలన్నారు అనంతరం డ్రోన్లతో విత్తనాలు,ఎరువులు చల్లే విధానాన్ని క్షేత్రస్థాయిలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానంఅధిపతి డాక్టర్ ఎన్ లింగయ్య, కెవికె కార్యక్రమాల సమసన్వయకర్త డాక్టర్ శ్రీనివాసరావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ స్వర్ణలతాదేవి, శాస్త్రవేత్తలు శ్రీధర్,శివప్రసాద్, అధ్యాపకులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాల వారోత్సవాల ర్యాలీ

పెన్‌పహాడ్, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలో తల్లి పాల వారోత్స వాల్లో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఎంపిడివో బాణాల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ తల్లి పాలు అప్పుడే పుట్టిన బిడ్డలకు శ్రేష్టమని, బిడ్డల పెరుగుదలకు దోహదం చేస్తాయని, భవిష్యత్తులో వ్యాధి నిరోధక శక్తి పెంచుతుందని తెలిపారు. మ ండల కోఆప్షన్ సభ్యులు షేక్



రఫీ, ఎంపీవో నరేష్, ఎపిఎం అజయ్, ఏపీవో రవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్ అనీఫా, అంగన్‌వాడీ కార్యకర్తలు ఊర్మిళ, విజయ, సుజాత, వివోఎలు మమత, సరిత, ఆశ కార్యకర్తలు కవిత, వెంకటరమణ పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికులను అరెస్టు చేయడం అమానుషం

పెన్‌పహాడ్, ఆగస్టు 4 ప్రభాతవార్త

గ్రామపంచాయితీ కార్మికులు వారి సమస్యల సాధనకై శాంతియుతంగా నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇంటి ముట్టడిని నిర్వహించతలపెట్టగా ముందస్తుగా గ్రామపంచాయితీ కార్మికులను అరెస్టు చేయడం అమానుషమని జిల్లా ఉపాధ్యక్షుడు రణపంగ కృష్ణ, జిపి కారి ్మకుల సంఘం మండల అధ్యక్షుడు వెంకన్న అన్నారు. గత 30 రోజులుగా మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జిపి కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. నెల రోజులుగా సమ్మె చేస్తున్నా గ్రామపంచాయితీ కార్మికుల సమస్యను పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. అలాంటి వారి కుటుంబాలు



గడవడమే కష్టంగా ఉంటే వారిని పర్మినెంట్ చేయాల్సిన ప్రభుత్వం అరెస్టు చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టు అయిన వారిలో జిపి కార్మికులు ధనియాకుల శ్రీనివాస్, నకిరేకంటి నరసయ్య, మట్టయ్య, సైదులు, రమేష్, జానయ్య, వెంకన్న, పాండురంగయ్య పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల ముందస్తు అరెస్టు

ఆత్మకూర్ఎస్, ఆగస్టు 4, ప్రభాతవార్త:

తమ సమస్యలు పరిష్కరించాలంటూ గత నెల రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికులకు శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. పంచాయితీ రాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముట్టడికి పిలుపునిచ్చిన కారణంగా పంచాయితీ కార్మికులను ముందస్తు అరెస్టు చేసినట్లు ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. గ్రామపంచాయితీ కార్మికులపై అక్రమ అరెస్టులు రాజకీయ వేధింపులు ఆపాలి:తమ సమస్యలు పరిష్కరించాలంటూ సమ్మెకు దిగి నేటికి 30 రోజులు కడుస్తున్న ఈ తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయితీ కార్మికులపై అనుచిత దోరణి చేస్తుందని ఇది సరైన విధానం కాదని పంచాయితీ కార్మికుల సంఘం జిల్లా జేఏసీ, నాయకులు తన్నీరు వెంకన్న, సైదులు అన్నారు. గ్రామపంచాయితీ కార్మికుల యొక్క



న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా అక్రమ అరెస్టు చేయడం పట్ల తీవ్ర నిరసన తెలిపారు. ఈ ప్రభుత్వం తక్షణమే గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలను పరిష్కరంచాలి లేదంటే సమ్మె ఉధృతం చేస్తామన్నారు. మా సమస్యలు పరిష్కరించని ఎడల గాడిదలకు పందులకు సమ్మె నోటీసు ఇవ్వాల్సి ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బండారు సైదులు, ప్రసాద్, పవన్, పీటర్, శ్రీను, ప్రవీణ లింగ నాయక్, వెంకన్న, వీరయ్య, అంజయ్య, శేఖర్, సంతోష, నాగమ్మ, బిక్షం, లచ్చయ్య, రంగయ్య పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సహకరించాలి

ఆత్మకూర్ఎస్, ఆగస్టు 4, ప్రభాతవార్త:

బాల్యవివాహాల నిర్మూలనకు మండల స్థాయి అధికారులు సహకరించాలని ఎన్ని ఫౌండేషన్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో జరుగుతున్న బాల్య వివాహాలు నిర్మూలనకు సహకరించాలని ఎన్ని ఫౌండేషన్ మండల ఇంచార్జి ఉత్స వాయి లలిత కోరారు. స్తానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటరెడ్డికి డిప్యూటీ తహసిల్దార్ పుష్పకు వినతిపత్రం అందజేశారు. గిలకతుల సైదమ్మ, కేతమ్మ, గాయత్రి, జానకమ్మలు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

మోతె, ఆగస్టు 4, ప్రభాతవార్త:

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని స్టేట్ టీం లీడర్ జయరామ్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర , జిల్లా వైద్య అదికారుల బృందం మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. నట్టల నివారణ మందులు, బోదకాలు నివారణ మందులు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి పంపిణీ చేయాలని వైద్యాధికారుల బృందం ఆరోగ్య సిబ్బందికి సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణకు మందులు తప్పక తీసుకోవాలని సూచించాలన్నారు. 10



నుండి 26 వరకు బోదకాలు మాత్రలు పంపిణీ చేయాలన్నారు. రోగం వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ సాహితీ, మండల వైద్యాధికారి నాగరాజు, పిహెచ్ఎన్ సీత, సూపర్‌వైజర్ కమలమ్మ, శ్రీదేవి, ఎల్‌టీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో జీపి కార్మికుల పోరాటం ఆగదు

మోతె, ఆగస్టు 4, ప్రభాతవార్త:

అక్రమ అరెస్టులతో జిపి కార్మికుల పోరాటం ఆగదని మండల పంచాయితీ కార్మికుల సంఘం అద్యక్షులు చిట్యాల రవిచంద్ర అన్నారు. గ్రామపంచాయితీ కార్మికులు వారి సమస్యల సాధనకై శాంతియుతంగా నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇంటి ముట్టడిని నిర్వహించ తలపెట్టగా ముందస్తుగా గ్రామపంచాయితీ కార్మికులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం అమానుషమని అన్నారు. మండల కేంద్రంలో నెల రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయితీ కార్మికుల సమస్యను పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శమని అలాంటిది వారి కుటుంబాలు గడవటమే కష్టంగా ఉంటే వారిని పర్మినెంట్ చేయాల్సిన ప్రభుత్వం అరెస్టు చేయడం ఏంటని ఆవేధన వ్యక్తం చేశారు. అరెస్టు అయినవారు ఉపాధ్యక్షులు అయితబోయిన



పరుశరాములు, కార్యదర్శి నవీల నాగరాజు, గౌరవ సలహాదారులు, తుమ్మకొమ్మ అకుల్, జలగం తిరపయ్య, పొడపంగి లక్ష్మినారాయణ, కోటేష్, రేణుక, నాగమణి, గ్రామపంచాయితీ ఉద్యగ కార్మికులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్ట్

వలిగొండ ప్రభాతవార్త:

గత 30 రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు సమ్మె చేయడం శుక్రవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పాలకుర్తి కార్యాలయం ముట్టడికి వెళ్తారని స్థానిక పోలీసులు పంచాయతీ కార్మికులను ముందస్తు అరెస్ట్ చేసి, స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో కొండే నర్సింహా, మంటిపెల్లి వెంకటేశం, రాజు, లక్ష్మమ్మ, కౌసల్య, రాములమ్మ, రేణుక, కవిత, పుష్ప తదితరులు పాల్గొన్నారు.






## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

పాలకవీడు, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని మూసీఒడ్డు సింగారం గ్రామంలోని ప్రాధమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతుందని, దానిలో భాగంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకుని ఉన్నత స్థితిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కెవి సూర్యనారాయణ, ఎంజిఎఫ్ కట్ట శ్రీనివాస్‌రెడ్డి, జోనల్ చైర్మన్ బట్టు మధు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మాలోతు బాలునాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోప, ఉపాధ్యాయులు యూసుఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఆలేరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:



ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బీజేపీ పట్టణ కమిటీ ఆద్వర్యంలో సందర్శించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 పడకల ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిని 15 పడకలకు కుదించడం సిగ్గుచేటని, నియోజకవర్గ కేంద్రానికి రావలసిన 100 పడకల ఆసుపత్రిని గుట్టకు తరలించుకుపోయారని ఈ ప్రబుత్వ ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించకపోవడం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు 30 నుంచి 40 వరకుక ప్రసూతిలు జరిగేవని ఇప్పుడు అందులో సంగ కూడా జరగకపోవడంపై ప్రస్తుత డాక్టర్ల నిర్లక్ష్యమే కారణమని చెప్పారు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కరించాలని విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ మండల అద్యక్షులు బడుగు జహంగీర్, దూసరి రాఘవేంద్ర తోపాటు నాయకులు తోట మల్లయ్య, కటకం నందం, జెట్ట సిద్దులు, కుడికాల మురళి, బందెల సుభాష్, అంగిడి ఆంజనేయులు, నరేందర్, కల్లెం రాజు, నంద గంగేష్, సందీప్, పగడాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు అమృతంతో సమానం

మోతె, ఆగస్టు 4, ప్రభాతవార్త:

తల్లిపాలు అమృతంతో సమానం అని పుట్టిన శిశువుకు గంటలోపు ముర్రుపాలు పట్టించాలని సీడీపీఓ శ్రీవాణి, వైధ్యాదికారి నాగరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తల్లిపాల వారోత్స వాల సందర్భంగా అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, శిశువుకు ముర్రుపాలు పట్టించడం వల్ల రోగ నిరోదక శక్తి పెరుగుతుందని, తల్లిపాలలో శిశువు ఎదుగుదలకు అవసరమైన పోషకాలు ఉంటాయన్నారు. కండ్ల కలకలు, సీజనల్ వ్యాధుల పట్ల గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని వైధ్యాదికారి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యం. అలివేల, అంగన్వాడి సూపర్‌వైజర్లు మంగతాయి, జ్యోతి, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసిఆర్ సాహసోపేతమైన నిర్ణయం

వలిగొండ, ప్రభాతవార్త :

2018 ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు, ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల సంక్షేమమే లక్ష్యంగా సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం రైతుల పక్షపాతిగా నిలిచిన ఘనత సీఎం కేసిఆర్‌కే దక్కుతుందని, నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజగోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల శాఖ, పట్టణ శాఖ అధ్యక్షులు తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎమ్మె లింగస్వామిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు, శుక్రవారం స్థానిక ప్రధాన కూడలిలో రైతులకు రుణమాఫీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రైతులతో కలిసి ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పట్టణానికి చెందిన బందారు బీరప్పకు రూ.60వేలు, ఊర మదార్‌కు రూ.38వేలు, సంకరి లావణ్య 32 వేలు, చెక్ మంజూరు కాగా లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ళ రాజవర్ధన్‌రెడ్డి శాలువాలు పూమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్‌రాజు, స్థానిక సర్పంచ్ బోళ్ళ లలిత శ్రీనివాస్, పహిల్వాన్‌పురం సర్పంచ్ తుమ్మల వెంకట్‌రెడ్డి, ఆయిటిపాముల రవీంద్ర, పైళ్ల భీమార్జున్‌రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, చెరుకు, శివయ్య, పబ్బు సురేందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనపురం కవిత, మండల రైతు కో.ఆర్డినేటర్ పడమటి మమత, ఎమ్మె మల్లేశం, కుందారపు కొమరయ్య, ఆయిటిపాముల రవీంద్ర, మామిండ్ల రత్నయ్య, ఏ.సత్యనారాయణ, కీసరి, తదితరులు పాల్గొన్నారు.




# జిపి కార్మికుల సమ్మెతో అధ్వానంగా రాజాపేట పారిశుధ్యం

రాజాపేట ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నెలరోజులు కావస్తుండడంతో మండలంలోని అన్ని గ్రామాల పరిస్థితి కంటే మరి అద్వానంగా రాజాపేట పరిస్థితి నెలకొంది. రోడ్లన్నీ చెత్తాచెదారంతో దుర్గంధం వెదజల్లుతూ దోమలు, ఈగల వ్యాప్తితో పందుల స్వైర విహారం కొనసాగుతోంది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతూ అనారోగ్యం బారిన పడుతున్నారు. మండల కేంద్రంలో ప్రతి గురువారం సంత కొనసాగుతుండగా మహాత్మా గాంధీ కూడలి నుండి ఇందిరా గాంధీ కూడలి వరకు సంత జరుగుతుండడంతో మరుసటి రోజు శుక్రవారం పరిస్థితి అద్వానంగా ఉంటుంది. గతంలో గ్రామపంచాయతీ కార్మికులు పూర్తిగా శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి ట్రాక్టర్‌లో డంపింగ్ యార్డ్‌కు చెత్తను తరలించేవారు. కాగా నెల రోజుల నుండి 4 సంతలు కొనసాగడంతో పరిస్థితి అధ్వానంగా తయారైంది. ఈ విషయంపై సమ్మె చేస్తున్న కార్మికులు తాత్కాలికంగా కూలీలతో శుభ్రం చేయించే గ్రామ కార్యదర్శి ప్రయత్నాన్ని అడ్డుకుంటున్నారు. దీంతో ఎక్కడి చెత్త అక్కడే, కుళ్ళిపోయిన కూరగాయలు ఇతర వస్తువులు దుర్వాసన వెదజల్లుతూ ఉడిపోతున్నాయి. సమస్య మురికి కాలువలో పారిశుధ్యం సమస్యలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఓవైపు కుక్కలు, పందులు, కోతులు, మేకలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు అదనంగా గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె వల్ల కొత్త కొత్త సమస్యలు అనుభవిస్తున్నారు. పరిస్థితిపై ప్రజలు ఆగ్రహంగా ఉన్నారు.

# కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

భువనగిరి ప్రభాతవార్త:

రాహుల్ గాంధీపై విధించిన అనర్హత వేటుపై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ భువనగిరిలో కాంగ్రెస్ శ్రేణులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ.. శుక్రవారం భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనదని, భారతదేశంలో ఇంకా ప్రజాస్వామ్య పునాదులు గట్టిగా ఉన్నాయని, దేశంలో నిరంకుశత్వానికి అనివేతకు తావు లేదని దేశ ప్రజలందరికీ మరోసారి ఈ దేశంలో న్యాయం బతికే ఉందనడానికి నమ్మం ఏర్పడిందని బావి భారత ప్రధాని రాహుల్ గాంధీకి ఈ దేశంలో పెరుగుతున్న ఆదరణను చూసి భారత్ జోడో యాత్ర విజయవంతంతో భయంతో భవిష్యత్ అంధకారం అవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ హోం మంత్రి అమిత్ షా తెలివైన అక్క ఉండి నడిపించిన కుళ్ళు కుతంత్రమే రాహుల్ గాంధీపై అనర్హత వేటు అంశమని, దేశ ప్రజలందరూ రాబోయే ఎన్నికల్లో నిరంకుశ బిజెపి ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడనున్నారని, కేంద్రంలో రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని అన్నారు. రాహుల్ గాంధీ స్ఫూర్తితో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంతో పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు కైరం కొండ వెంకటేష్, ఈరరపాక నరసింహ, పడిగల రేణుక ప్రదీప్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యకులు దర్గాయి హరిప్రసాద్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ మైనార్టీ సెల్ సేవాదళ్ జిల్లా అధ్యకులు బర్రె నరేష్, మంగా ప్రవీణ్, ఎండి.బబ్లు, పిట్టల బాలరాజు, కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన క్యాదర్శి పుట్ట గిరీష్ కుమార్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు కొల్లూరి రాజు, ముచల మనోజ్, జువ్వగని శ్రీధర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వల్లగురుగుల రఘుబాబు, దేవరకొండ నరసింహాచారి, గ్యాస్ చిన్నా, మచ్చ నరసింహ గౌడ్, మాదాసు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ ఏఎన్ఎంలు ముందస్తు అరెస్టు

మోత్కూరు, ప్రభాతవార్త :

ఎంటా ప్రవేశ పరీక్ష లేకుండా రెగ్యూలైజేషన్ చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సెకండ్ ఏఎన్ఎంను యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరులో పోలీసులు శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో కోట మంజుల, పెసర ఇందిర, జిట్ట సైదమ్మ, దామెర పార్వతమ్మ, భూక్య మంగమ్మ ఉన్నారు.

# రుణ మాఫీ కాదు, వడ్డీ మాఫీ చేయాలి

రాజాపేట ప్రభాతవార్త:

కేసీఆర్ 2018 తన ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు రుణమాఫీ చేస్తామని ఓట్లు వేయించుకున్న కేసీఆర్ మళ్ళీ ఎన్నికల సమయం దగ్గర పడటంతో రైతులను మోసం చేయాలని చూస్తున్నారని, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రూ.1లక్షకు వడ్డీ రూ.1లక్ష కంటే ఎక్కువ అయిందని రైతు పక్షపాతి అని చెప్పుకుంటున్న కేసీఆర్‌కి రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీతో పాటు వడ్డీ మాఫీ కూడా చేయాలని డిమాండ్ చేశారు.



## ఎర్రబెల్లి క్యాంప్ కార్యాలయం ముట్టడికి వెళ్లిన గుండాల గ్రామపంచాయతీ కార్మికులు

గుండాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె 30వ రోజు యధావిధిగా కొనసాగింది. ఇందులో భాగంగా శుక్రవారం గుండాల నుండి గ్రామపంచాయతీ కార్మికులు పంచాయతీరాజ్ మినిస్టర్ ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి క్యాంపు కార్యాలయం ముట్టడికి బయలుదేరారు. ఈ కార్యక్రమంలో యమగాని గోపాల్, రామకృష్ణ, పరశురాములు, గిరిబాబు, నరసింహాచారి, శ్రీను, యాదయ్య, భాగ్యమ్మ, ఇందిరా, ఎల్లయ్య, శీను, మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వంగాల గ్రామంలో పశు వైద్య శిబిరం

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని వంగాల గ్రామంలో పశు వైద్య పశుస వర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష ప్రారంభించి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరి పశుసంపదన కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసిందని, రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు. సుమారు 130 పశువులకు వైద్య పరీక్ష నిర్వహించి టీకాలు వేశారు. వీఏ ప్రవీణ్, గోపాలమిత్ర గోవింద్, నరేష్ రైతులు పాల్గొన్నారు.






## మత్స్యగిరి హుండీ లెక్కింపు

వలిగొండ ప్రభాతవార్త:

మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో శుక్రవారం దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీ తెరిచి లెక్కించగా 4 నెలల 12 రోజులకు గాను రూ.14,46,646 ఆదాయము వచ్చినట్లు దేవస్థానం కార్య నిర్వాహణాధికారి ఎస్.మోహన్‌బాబు తెలిపారు. దేవాదాయశాఖ భువనగిరి డివిజన్ పరిశీలకులు బి.సుమతి పర్యవేక్షణలో ఎక్కించడం జరిగింది. ఈ హుండీ లెక్కింపులో దేవస్థానం అర్చకులు సిబ్బంది, భక్తులు, కెనరా బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సోక్కుల మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలు, నట్టల నివారణ మందులను పంపిణీ చేయనున్నట్లు, అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీకాల వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసీ మోహన్‌బాబు నాయకన, పశు వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ జనార్ధన్, పశు వైద్య సిబ్బంది ఎన్.శేఖర్, వి.శేఖర్, ఎస్.రాఘవేందర్, ఎండి.శంషుద్దీన్, పెండెం ప్రవీణ్, గోపాలమిత్రులు హర్ష, మహేష్, కర్ణాకర్, పశు మిత్రులు కావ్య, శ్రీలత, లలిత, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## తలకిందుల నిలబడి నిరసన వ్యక్తం చేసిన గ్రామపంచాయతీ కార్మికులు

తుర్కపల్లి ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెలో భాగంగా 30వ రోజు శుక్రవారం తలక్రిందుల నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనరసింహ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కారోబార్లు, సిబ్బంది డిమాండ్లను నెరవేర్చాలని, తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, కోశాధికారి కృష్ణ, ప్రచార కార్యదర్శి శేఖర్, కార్యవర్గ సభ్యులు పలుగుల ప్రశాంతి బాలాజీ, మల్లేశం, సురేష్, చంద్రయ్య, వెంకులు, బిక్షపతి, అనిత, సుగుణమ్మ, మంజుల, సుశీల, లక్ష్మీ, ఎల్లమ్మ, కరుణాకర్, లక్ష్మీరాజయ్య, కనకయ్య, ఆశీర్వాదం మల్లమ్మ, ఎల్లయ్య, గణేష్, బుచ్చా నాయక్, బచ్చు యాదమ్మ, పోచమ్మ, లక్ష్మీ మంగ, నరసింహులు, లక్ష్మయ్య, కనకయ్య, నరసింహులు, పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో జిపి కార్మికుల వినూత్న నిరసన

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలో గ్రామపంచాయతీ కార్మికులు 30 రోజులుగా సమ్మె చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వంపై శుక్రవారం వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. దీక్ష శిబిరంలో ఉరి వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మరి యాకయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

# అధిక దిగుబడులు తడి, పొడి సాగు విధానంతోనే సాధ్యం



జాజిరెడ్డిగూడెం 04 ప్రభాతవార్త

వరిలో అధిక దిగుబడులు తడి పొడి సాగు విధానంతోనే సాధ్యమని సిపిఎక్స్ అసోషియేటెడ్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.నరసింహారెడ్డి, స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గొన్నెయలు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అడివెంల గ్రామంలో రైతులకు తడి, పొడి విధానంలో వరి సాగుపై కోర్ కార్బన్ ఎక్స్ ల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ వారి నేతృత్వంలో స్వామి వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల వలన భూగర్భ జలాలపై ఒత్తిడి పెరగటం వల్ల వ్యవసాయంలో నీటి సమర్థ యజమాన్య పరిస్థితులను పాటించడం ఎంతో అవసరమన్నారు. వరి పొలంలో అతి ప్రమాదకర వాతావరణ కాలుష్యానికి కారణమైన మిథేన్ విష వాయువును విడుదల కాకుండా నివారించవచ్చని సూచించారు. తడి, పొడి పద్ధతిలో వరి సాగు చేయడం వలన వరి పంట వేరు వ్యవస్థ బలంగా అభివృద్ధి చెంది బలమైన గాలులకు కింద పడిపోకుండా ఉంటుందని దిగుబడి కూడా అధికంగా వస్తుందని అన్నారు. నీటి వినియోగ శాతం 17 నుండి 30 వరకు తగ్గుతుందని అన్నారు. రైతులు కో ఆర్డినేటర్లకు సహకరించి సాగు విధానాన్ని పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ జీషాన్ అలీ, సిపిఎక్స్ కన్సల్టెంట్ పాండు, వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ సూపర్వైజర్ బానోత్ యాకుబ్‌నాయక్, మత్స్యశాఖ చైర్మెన్ జానయ్య, వివిధ మండలాల కో ఆర్డినేటర్స్, రైతులు తదితరులు పాల్గొన్నారు.





## రాజు కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి



జాజిరెడ్డిగూడెం 04 ప్రభాతవార్త

ఇటీవల మృతి చెందిన ప్రజా నాట్యమండలి కళాకారుడు పగిడిమర్రి రాజు కుటుంబాన్ని శుక్రవారం ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ పరామర్శించి కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, శ్రీనివాస్, నాగరాజు, యాగానందం, తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, సురేష్, శేఖర్, లింగమల్లు, సైదులు, సాయిలు, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అడ్డగూడూరు 04 ప్రభాతవార్త

సైబర్ నేరాలపై ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ డి.నాగరాజు అన్నారు. అడ్డగూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని చౌళ్లరామారం మెయిన్ రోడ్ వద్ద శుక్రవారం వాహనదారులకు, మహిళ కూలీలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కేశవరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ నాగభూషణం చారి, కానిస్టేబుల్ శ్రీనివాస్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టులు అప్రజాస్వామికం

శాలిగౌరారం 04 ప్రభాతవార్త

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీని ముట్టడించిన యూత్ కాంగ్రెస్ నాయకుల అరెస్టు అప్రజాస్వామికమని నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజ రమేష్, నల్గొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వడ్లకొండ పరమేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తీరుపారు మల్లయ్య, గోధుమల వెంకటరెడ్డి, శంకర్, శివరాజ్, శ్రీను, బీరప్ప, వీరయ్య, వెంకన్న, బందేలి, టి.రవి, అనిల్, శ్రీకాంత్, నాగరాజు, సందీప్, వేణు, నరేష్, ఎస్.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీ తప్పదు

నాగారం 04 ప్రభాతవార్త



ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ తప్పదు కష్టపడి పనిచేసిన ఉద్యోగికి ఎల్లప్పుడు గుర్తింపు లభిస్తుందని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ హరిచంద్రప్రసాద్ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మరింత ఉన్నత పదవులు పొంది ప్రజలకు మరింత సేవ చేయాలని భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో ఉండి అభివృద్ధిపథం వైపు నడిపించేందుకు కృషి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపిడిఓ శోభరాణి, ఎస్ఐ ముత్తయ్య, ఏఓ గణేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం

జాజిరెడ్డిగూడెం 04 ప్రభాతవార్త



తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటివని తుంగతుర్తి ప్రాజెక్టు అధికారి వెంకటరమణ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాల నర్సయ్య, సూపర్వైజర్ అనిత, పాఠశాల ఉపాధ్యాయులు స్వజన, వార్డు సభ్యులు శైలజ, అంగనివాడీ టీచర్లు శివరంజని, గర్భిణీలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పండగలా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జన్మదిన సంబరాలు



నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 4 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి జన్మదిన సంబరాలను నేరేడుచర్లలో శుక్రవారం నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల మధ్య పండుగలా జరుపుకున్నా రు. ఈ సందర్భంగా సోమప్ప ఆలయపూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. హిందు, ముస్లిం, క్రిస్టియన్ల పెద్దలు సర్వమత ప్రార్థనలు చేశారు. గజమాలతో ఘనంగా సన్మానించారు. బాణసంచాపేల్చారు. విజయ సంకేతానికి చిహ్నంగా తల్వార్‌ను బహుకరించారు. ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకు లు, కార్యకర్తల కేరింతల మధ్య కేక్ కట్ చేశారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మిరా ర్యలగూడ-కోదాడ జాతీయ రహదారి సమీపంలో ఏరా ్పటు చేసి జన్మదిన వేడుకలతో జన సందడితో జై సైదన్న నినాదాలతో మార్మోగింది. మండలంలోని సోమప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఎంపిపి లక్ష్మమళ్ల జ్యోతిభిక్ష ం, జడ్పిటిసి రాపోలు నర ్సయ్య, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప ్పిరెడ్డి, మార్కె ట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలపార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, కృష్ణనాయక్, కిష్టపాటి అంజిరెడ్డి, నేరేడుచర్ల పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు చిత్తలూరి పెదసైదులు, ఎల్లబోయిన లింగయ్య, సహకార సంఘ చైర్మన్లు శాఖమూరి శ్రీకాంత్, అనంతు శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొనతం సత్యనారాయణరెడ్డి, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, కౌన్సిలర్లు బాషా, అలక సరిత సైదిరెడ్డి, తాళ్లూరి సాయి, వేమూరి నాగవేణి, నారాయణ, కుంకు సులోచన శ్రీనివాసరావు, లలిత భరత్, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్లు కడియం వెంకటరెడ్డి, వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ జడ్పిటిసి అన్నపురెడ్డి నారాయణరెడ్డి, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల సోమిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోణతం ఆదిరెడ్డి, ఆకారం వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి సుందరయ్య, ఇంజమూరి రాములు, చిట్యాల శ్రీను, నందిపాటి హిందుజ, గోపగాని మారయ్యగౌడ్, కొమరాజు వెంకట్, రూపాని ఉదయ్, బుడిగ చంద్రగౌడ్, తుమ్మలూరు సైదిరెడ్డి, షేక్ బషీర్,కడమంచి జాన్, టి.శ్రీకాంత్, రాజేష్, నక్క రమాదేవి, గంట ఝాన్సీ, పసుపులేటి సైదులు, మహమూద్ అలీ, బొలిశెట్టి సుధీర్, నక్క గిరి, కొప్పులక్ష్మీనారాయణగౌడ్,

## ఆల్బెండజోల్ మందుల పంపిణీ

జాజిరెడ్డిగూడెం 04 ప్రభాతవార్త



జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకోని పిల్లలకు ఆల్బెండజోల్ మందులను పంపిణీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని కోడూరు యుపిఎస్ పాఠశాలలో చిన్నారులకు ఆల్బె ండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానో పాధ్యా యులు ప్రభాకర్, ఉపాధ్యాయులు సాయిలు, ఏఎన్ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు

తిరుమలగిరి 04 ప్రభాతవార్త



గత 30 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు ఛలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం పిలుపు మేరకు తిరుమలగిరి మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్మికులను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిని అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన తర్వాత వదిలిపెట్టారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో శ్యామల నాగయ్య, బద్రు, మహేష్ తదితరులు ఉన్నారు.

# ముందస్తు అరెస్టులు

జాజిరెడ్డిగూడెం 04 ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్మికులు, రెండో ఏఎన్ఎంలు, మున్నూరు కాపు సంఘం నాయకులను అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు చేయడం దారుణమని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు జేడి కృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీశైలం, మంద నాగార్జున, సుధాకర్‌రెడ్డి, లింగయ్య, యాదగిరి, రెండో ఏఎన్ఎంలు విజయశాంతి, నాగరాణి, మున్నూరు కాపు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, రాజేష్, అరుణ్, శ్రీను, యాదగిరి, రాజారాములు తదితరులు ఉన్నారు.

# జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా భారతదేశపటం



**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 4 ప్రభాతవార్త**

నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు బంకమన్నుతో తయారు చేసిన భారతదేశనమూనాను, దాని నైసర్గిక స్వరూపంను విద్యార్థులను, తల్లిదండ్రులను ఆకట్టుకుంది. ఈ పాఠశాల విదా ్యర్థులు సాంఘిక శాస్త్ర ంలోని మొదటి పాఠానికి సంబ ంధించిన ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా బంకమన్నుతో భారతదేశ పటాన్నిరూపొందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మదార్ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక చెరువు నుంచి బంకమన్ను సేకరించి వారి సోషల్ స్టడీస్ మొదటి పాఠానికి సంబంధించిన ప్రాజెక్ట్ వర్క్‌ను నాలుగు రోజులు కష్టపడి భారతదేశ పట నమూనాను తయారు చేశారన్నారు. ఈ నమూనాలో హిమాల యాలు, జీవనదులు, దక్షిణప్రాంత నదులు, దక్కన్ పీఠభూములు, ధార్‌ఎడారి, తూర్పు, పశి ్చమ కనుమలు, తూ ర్పుతీర ప్రాంత మైదానాలు, భారత సమాజంలో విభిన్నమతాలు, భాషలు, సంస్కృతులు, సాంఘిక, ఆర్థిక, సా ం స్కృతిక భిన్నత్వాన్ని నమూనా పటంలో చూపారు. మన జాతీయజెండా, జాతీయ పండుగలు, జాతీయగీతం, జా తీయభాష, సెక్యులర్‌కు అర్థం ఇచ్చేలా విద్యార్థులు భారతదేశ నమూనా పటంలో పొందుపరిచారు. ఇలాంటి కార్య క్రమాలు విద్యార్థులలో సృజనాత్మకత వెలికితీయడంతోపాటు వారి స్వీయఅభ్యసనం, సర్వతోముఖాభివృద్ధికి తోడ్ప డతాయన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థులను, ఉపాధ్యాయులను పినాకిల్ విద్యాసంస్థ అభినందించారు.

## ఆలేరు బస్టాండ్‌లో బస్సుపాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలి: ఎస్ఎఫ్ఐ

**ఆలేరు, ఆగస్టు 4, ప్రభాతవార్త:**

ఆలేరు బస్టాండ్‌లో బస్సు పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్తానిక బస్టాండ్‌లోనే కంట్రోలర్ సుదర్శన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు బస్టాండ్ నుండి వందలాది మంది విద్యార్థిని విద్యార్థులు తమ విద్యాసంస్థలకు వెళ్తున్నారని కానీ వారికి ఇక్కడ బస్సు పాస్ కౌంటర్ లేకపోవడం వలన భువనగిరి లేదా జనగాం లాంటి ప్రాంతాలకు వెళ్లి బస్సు పాస్ కోసం చాలా ఇబ్బందులు పడవలసి వస్తుంది కాబట్టి వెంటనే ఆలేరులో బస్సు పాస్ కౌంటర్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు తమ గమ్యస్థానాలకు చేరే విధంగా సమయపాలన పాటించి బస్సులు నడపాలని చెప్పారు. ఈ సందర్భంగా వారు డిపో మేనేజర్‌ను కోరారు. ఈ సందర్భంగా వారు డిపో మేనేజర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది నేడే

**చింతలపాలెం ఆగస్ట్ 4 ప్రభాతవార్త**

రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది నేడే అని మండల వ ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ (ఇంఛార్జ్) శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ విడత రైతుబీమా పథకానికి దరఖాస్తు తేది నేటితో ముగుస్తుందని రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని, కొత్తగా పట్టాదార్ పాస్‌పుస్తకం వచి ్చన రైతులు, పట్టాపుస్తకం కలిగి ఇంతవరకు దరఖాస్తు చేసుకొని రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. చివరితేది ఆగస్టు 5వరకు మాత్రమే ఉన్నందున రైతులు ఉపయోగించుకోవాలన్నారు. 2023 పట్టాదారు పాస్‌పుస్తకం, ధరణిలో డిజిటల్ సంతకం అయి 18 జూన్ 2023 తేది పాస్‌బుక్ వచ్చిన రైతులు మాత్రమే అర్హులని తెలిపారు.కావల్సి న పత్రాలు.. 1.దరఖాస్తుఫారం, 2.రైతు ఆధార్‌కార్డు, 3.నామిని ఆధార్‌కార్డు, 4.రైతు పట్టాదార్ పాస్‌పుస్తకం లేదా 18 జూన్ 2023వ తేది వరకు డిజిటల్ సంతకం అయిన ఆన్‌లైన్ పేపర్ 18 సంవత ్సరాలు నిండి 59 సంవత్సరాలలోపు ఉండాలన్నారు. 14 ఆగస్ట్ 1964నుండి 14 ఆగస్ట్ 2005 తేది మధ్యలో పుట్టిన రైతులుమాత్రమే రైతుబీమాకి అర్హులని పూర్తి వివరాలకు వ్యవసాయ కార్యాలయంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.

## అమ్మపాలు అమృతం వంటివి

**గుండాల ప్రభాతవార్త:**

అమ్మపాలు అమృతం వంటివి, తల్లి పాలలో చాలా పోషకాలు ఉంటాయని, చిన్న పిల్లలకు క్రమం తప్పకుండా తల్లిపాలు ఇవ్వాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాక్ పాష బేగం అన్నారు. మరిపడిగ అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ.. 1991 ఫిబ్రవరి ప్రతి సంవత్సరం తల్లిపాల వారోత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. మొత్తం 170 దేశాలలో ఈ తల్లిపాల వారోత్సవాలు జరుపుకోవాలని అన్నారు. ప్రతి తల్లి డెలివీర అవ్వగానే పాలు పట్టించాలని, లేదా ఒక గంటలోపు పాలు పట్టించాలని, కేవలం తల్లిపాలు 6 నెలలు మాత్రమే ఇవ్వాలని అన్నారు. నవజాత మరణాలనేవి ఎక్కువగా జరుగుతున్నాయని, అలాగే ఆరు నెలల్లోపు పిల్లలు ఎక్కువగా చనిపోతున్నారని, కేవలం 6 పులలే తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 6 నెలలు దాటిన పిల్లలకు బలమైన పౌష్టికహారంతోపాటు చిరుధాన్యలతో తయారు చేసిన ఫుడ్ అందించాలని అన్నారు. ఈ 2023వ సంవత్సరంలో మన 32వ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు టి.కళమ్మ, కే.స్వరూప, ఆశా వర్కర్లు వి.భాగ్యమ్మ, జి.కళమ్మ, కిషోర బాలికలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

## బండికి శుభాకాంక్షలు తెలిపిన గూడూరు

**భువనగిరి, ప్రభాతవార్త :**

బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్‌కుమార్ భాధ్యతలు చేపట్టి ఢిల్లీ నుండి హైద్రాబాద్‌కు వచ్చిన సందర్భంగా బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి శంషాబాద్ విమానాశ్రమంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగస్ట్ 4 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం తెలంగాణ ముఖ్యమ ంత్రి కెసిఆర్‌ను ప్రగతి భవన్‌లో మర్యాద ూపూర్వకంగా కలిసి ఆశీరా ్వదాలు తీసుకొని ధ ాన్యవాదాలు తెలిపారు. అన ంతరంనియోజకవర్గ అభివృద్ధి కొరకు మాట్లాడినట్లు తెలిపారు.

## రాజాపేట యూత్‌కి క్రికెట్ కిట్టు అందించిన వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్

**రాజాపేట ప్రభాతవార్త:**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం రాజాపేట యూత్‌కి క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. యువతకు ప్రోత్సా హం ఇస్తూ క్రికెట్ టిక్కెట్టును వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అందజేయడం అభినందనీయమన్నారు. మండలంలోని బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ ఆర్థికంగా వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆదుకుంటున్నారని వివరించారు. ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని స్పందిస్తున్నారని, ప్రజల సమస్యలకు పరిష్కారం కోసం గజమెత్తుతున్నాడని కొనియాడారు. క్రికెట్ కిట్‌ను అందుకున్న యూత్ వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజు, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, పట్టణ అధ్యక్షులు ఎర్రగోకుల వినోద్, కోయ మధు, ఓబీసీ నాయకులు లక్ష్మణ్, బీరప్ప, చింతం వేణు, బిల్ల జలేందర్, జడల శేఖర్, సునంబట్టి రాజు, శ్రీను, స్థానిక నాయకులు పాల్గొన్నారు.




## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

**నేరేడుచర్లటౌన్ ఆగస్ట్ 4 ప్రభాతవార్త**



తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిసు ్తుందని కౌన్సిలర్ అలక సరిత సైదిరెడ్డి అనా ్నరు. నేరేడుచర్ల మండలం నర్సయ ్యగూడెం గ్రామంలో అంగన్వాడికేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార ్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అలక సరిత సైదిరెడ్డి మాట్లాడుతూ తల్లిపాల వల్లనే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని పేర్కొన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బి.విజయ, ఆశ వర్కర్ ఉదర రమణ, తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## మేళ్ళచెరువు తహసిల్దార్‌గా బాద్యతలు చేపట్టిన జ్యోతి

**మేళ్ళచెరువు ఆగస్ట్ 4**

**ప్రభాతవార్త**



స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం పి.జ్యోతి తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. రెవెన్యూశాఖ ద్వారా మండల ప్రజలందరికీ మంచి సేవలు అందిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో డిప్యూటి తహసిల్దార్ పెండెం నాగేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావు, మ ంత్రిప్రగడ శశిధర్, చిలికేశపు రవీందర్, గురుప్రసాద్, వెంకటేశ్వరుల , సుదీప్‌రెడ్డి, వెంకటరామాపురం జానీ, వెంకమ్మతోపాటు పలువురు పాల్గొన్నారు.

## స్వయంభు సన్నిధిన ఎంఎల్‌ప



## శానంపూడి పుట్టినరోజు వేడుకలు

**మేళ్ళచెరువు ఆగస్ట్ 4 ప్రభాతవార్త**

స్థానిక ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరసా ్వమివారి ఆలయంలో శుక్రవారం హుజూర్‌నగర్ నియోజవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, విశేష పూజలు, అర్చనలు జరిపించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, బోగాల బాల వెంకటరెడ్డి, సూరిశెట్టి బసవయ ్య, బచ్చు శ్రీనివాసరెడ్డి, బుస్సా లక్ష్మి శ్రీనివాసరావు, శం కరమ్మతోపాటు పెద్ద సంఖ్యలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాలింతలకు పోషకాహారములు ముఖ్యం

**మేళ్ళచెరువు ఆగస్ట్ 4 ప్రభాతవార్త**

స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం జరిగిన తల్లిపాల వారోత్సవాల సభలో ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు మాట్లాడుతూ బాలింతలకు పోషకాహారములు ప్రతినిత్యం తీసుకోవడం చాలా ముఖ్యమని దీని ద్వారా పిల్లలకు సరిపోను తల్లిపాలు లభిస్తాయని అన్నారు. ఈ వారోత్సవాల కార్య క్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి

# నిధులను దుర్వినియోగం చేసిన ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి

*మర్రిగూడ, ఆగస్టు 4 ప్రభాతవార్త*

ప్రజా పరిషత్ నిధులను దుర్వినియోగం చేసి ఎంపిటిలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా దుర్వినియోగం చేసిన ఘనత ఎంపిపి మెండు మోహర్‌రెడ్డికే దక్కిందని అసమ్మతి ఎంపిటిసిల వర్గం మూకుమ్మడిగా ఆగ్రహం వ్యక్తం చేసింది. శుక్రవారం స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుపై పిఎసిఎస్ ఆధ్వర్యంలో రూ. 40 లక్షల మేరకు రైతులు ఆగమాఘం అయినప్పటికీ గత మూడు నెలలుగా కొనసాగుతున్న రైతుల ఆందోళనను ఒక్కరోజు కూడా ఎంపిపి సమస్య పరిష్కారం కోసం ఎన్నడు కూడా రైతులకు వెన్నుదన్నుగా నిలిచిన దాఖలాలు లేవని దామెరభీమనపల్లి ఎంపిటిసి సిలివేరు విష్ణు ఆరోపించారు. ఆర్‌డివోకు అవిశ్వాస తీర్మానం నోటీసులు జారీ చేసే హక్కు లేదని కోర్టును తప్పు దారి పట్టించి ఎంపిటిసిలకు సమాచారం ఇవ్వకుండా ఒంటెద్దు పోకడ పోయిన ఘనత ఎంపిపికే దక్కిందని ఆయన అన్నారు. మండలంలో మంజూరైన ప్రజా పరిషత్ నుండి మంజూరైన రూ. 1.30 కోట్లను దుర్వినియోగం చేసి క్రమశిక్షణా రాహిత్యానికి పాల్పడినట్లు విష్ణు ఆరోపించారు. అనంతరం తిరుగుండ్లపల్లి ఎంపిటిసి గండికోట రాజమణి హరికిషన్ మాట్లాడుతూ ఎన్ని ఒడిదుడుకులు ఎదుర్కొనైనా ఎంపిపిని గద్దె నుండి దించడమే తమ ధ్యేయమని అన్నారు.



గత నాలుగు సంవత్సరాలుగా ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి చేస్తున్న నిధుల దుర్వినియోగంపై మండలంలో పలువురు ఆరోపిస్తున్నప్పటికీ మిన్నకుండా ఉండడమే తమ మంచితనాన్ని గమనించాలన్నారు. అదే విధంగా కాంగ్రెస్ నుండి అధికార పార్టీలోకి మారి టిఆర్‌ఎస్ నుండి రూ. 60 లక్షలను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాజేయడం ఆయన క్రమశిక్షణా రాహిత్యానికి నిదర్శమన్నారు. ఈ సమావేశంలో ఎంపిటిసిలు బంతిలాల్, కటూ ్కరి వెంకటేష్‌గౌడ్, దాసరి మమత గోపాల్, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, మాడెం వెంకటయ్య, బిచ్చునాయక్, కొల్కులపల్లి యాదయ్య, వెంకటేశం, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి సామూహిక కృషి

*మర్రిగూడ, ఆగస్టు 4 ప్రభాతవార్త*

మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోతానికి సామూహికంగా కృషి చేసి రానున్న ఎన్నికల్లో మునుగోడు ఎమ్మెల్యేగా చల్లమల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడం కోసం అహర్నిశలు కృషి చేస్తామని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దం నరసింహగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జికెఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కు సరైన నాయకత్వం లేకపోవడంతోనే ఎన్నికల్లో వెనుకబాటుకు గురైందన్నారు. చల్లమల కృష్ణారెడ్డి నాయకత్వంలో గ్రామాలతో పాటు మండలం, నియోజకవర్గంలో ఊపందుకుంటుందన్నారు. ఇతర పార్టీలకు వలస వెళ్లిన నాయకులు కూడా తిరిగి కాంగ్రెస్ గూటికి చేరడం హర్షణీయమన్నారు. అనంతరం పరస్పరం నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



శ్రీనునాయక్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరపంగి శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జంగయ్య, బండ యాదయ్య, కొట ్టం శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**...నూనె రామస్వామి**

*చందంపేట,4ఆగష్టు,ప్రభాతవార్త:*

మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చందంపేట మండల కార్మికుల గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లా డుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 16వేల కార్మికులు ఈ విధానంలో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీసవేతనం అమలు చేయకుండా శ్రమ దోపిడీకి గురిచేస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ కార్మికులకు పిఆర్‌సి అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న




సమస్యలపై రాబోయే రోజులలో మరింత ఉధ్యమాలను సన్నధం కావాలని,పోరాటాల ద్వారానే మన వేతనాలు, సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పర్మినెంట్ చేస్తామని ఎన్నికలలో ఇచ్చిన హామి అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘంమండల అధ్యక్షుడు బ్రహ్మాచారి, ప్రసాద్,శ్రీకాంత్, శ్రీను, జబ్బర్, సురేష్,నదియా,తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్య కార్మికుడు మృతి

*నిడమనూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త*



చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ వేణు గోపాల్‌రావు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వీరమల్ల వెంకన్న(63) చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి తెప్పలో కూర్చుని వల ద్వారా చేపలు పడుతుండగా గాలికి తెప్ప తిరగబడి చెరువులో పడి మునిగిపోవడంతో వలలో చిక్కుకుని వెంకన్న నీటిలో మునిగిపోయాడు. విషయాన్ని గమనించిన స్థానికులు వెంకన్న కాపాడేందుకు వెళ్లే వరకు మునిగిపోయి మృతి చెందాడన్నారు. మృతుని కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ మహాసభను విజయవంతం చేయాలి

*కనగల్, ఆగస్టు 4 ప్రభాతవార్త*



ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం కనగల్ క్రాస్ రోడ్డులో నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నల్లగొండ నియోజకవర్గ ఇంచార్జి బొజ్జ చిన్న మాదిగ మాట్లాడుతూ ఈ నెల 17న మర్రిగూడ మండల కేంద్రంలో జరుగు జిల్లా మహాసభను విజయవంతం చేయాలని, ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు. ఈ మహాసకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఆగస్టు మూడవ వారంలో మాదిగల విశ్వరూప మహాసభను హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో ఇంచార్జి కందుల మోహన్, డుబ్బ సత్యనారాయణ, కొమ్ము యాదయ్య, కొండ కోటి, ఆదిమళ్ల సైదులు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## పారిశుద్య పనుల్లో సర్పంచ్

*మర్రిగూడ, ఆగస్టు 4 ప్రభాతవార్త*



సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయితీ కార్మికులు గత నెల రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న నేపధ్యంలో గ్రామాల్లో చెత్త చెదారం పేరుకుపోయి అపరిశుభ్ర వాతావరణం నెల కొంది. ఈ నేపధ్యంలో మేటి చందాపురం గ్రామ సర్పంచ్ దంపతులు జంగిలి లక్ష్మీప్రసన్న రవిలు గ్రామపంచాయితీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి తిరుగుతూ తడి, పొడి చెత్తను సేకరించారు. గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి ఇబ్బందులను తీర్చేందుకు చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పారిశుద్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

*మర్రిగూడ, ఆగస్టు 4 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో యరుగండ్లపల్లి గ్రామానికి చెందిన దంపతులు సిలివేరు ముత్తయ్య, పుల్లమ్మ దంపతులు తీవ్రంగా గాయపడిన సంఘటన శుక్రవారం మర్రిగూడ పోలీస్ స్టేషన్ ఎదురుగా చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ముత్తయ్య తన భార్య పుల్లమ్మతో కలిసి మర్రిగూడ నుండి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి వస్తుండగా ఎదురుగా వచ్చిన డిసిఎం వాహనం ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తక్షణం స్థానికులు తీవ్రంగా గాయపడిన భార్యాభర్తలను మాల్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం హైద్రాబాద్‌కు తరలించారు. ఈ విషయమై పోలీసులను సంప్రదించగా ఇంత వరకు తమకు ఎలాంటి ఫిర్యాధు అందలేదని పోలీసులు తెలిపారు.

## ఎఎన్ఎంల ముందస్తు అరెస్టు

*నాంపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త*



నిత్యం ప్రజా ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా విధులు నిర్వ హిస్తున్న తమకు న్యాయ పరమైన హక్కులను కలి ్పంచి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కాంట్రాక్టు పద్దతిలో విధులు నిర్వహిస్తున్న ఎఎన్ఎంలు శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న తమను వెళ్లనీయకుండా ప్రభుత్వం పోలీసులచే తమను అరెస్టు చేయడం అమానుషమని ఎఎన్ఎంలు స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు

*చండూరు,4ఆగష్టు,ప్రభాతవార్త:*

తల్లిపాల వారోత్స వాలలో భాగంగా చండూరు మున్సిపాలిటీలోగల అంగన్వాడీ సెంటర్‌లో శుక్రవారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలకు అమృతం వంటిదని, పుట్టిన గంటలోపు పిల్లల కు ముర్రుపాలు పట్టించాలన్నారు.ఇవి పిల్లల్లో వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తుందన్నారు. ముర్రుపాలు పసుపు వర్ణంలో ఉంటాయని, వాటిల్లో కొలస్టం అనే పదార్థం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్‌లు సునిత, కేదారి, జగదీశ్వరి,సునీత, అస్మాబేగం,విజయనిర్మల,సునీత,ఆయా కృష్ణవేణి,గర్భిణీలు,బాలింతలు, తలులలు, పిల్లలు పాల్గొన్నారు.



# గొంగిడి నిలయంలో ముగిసిన ఛండీయాగం





**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట పట్టణంలోని గొంగిడి నిలయంలో గత ఐదు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహించిన ఛండీయాగం శుక్రవారం పూర్ణాహుతితో ముగిసింది. ఈ హోమం విశేషంగా షోడశమాతృకా హవనం, దశమహావిద్యాహవనాదులు అన్ని పూర్తి చేసుకుని మధ్యాహ్నం 1 గంట వరకు పూర్ణాహుతి కార్యక్రమం జరిపించారు. అట్టి పూర్ణాహుతిని దర్శించడం వలన ఈ ఐదు రోజులలో చేసిన అన్ని పూజా హోమ అభిషేక వస్తాయని నమ్మకం. కనుక భక్తులందరూ ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీవెనలు పొంది తీర్థప్రసాదాలను తీసుకున్నారు. అనంతరం వేలాదిమందికి ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో అందరూ ఆదిత్యం తీసుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు భువనగిరి జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణారెడ్డి, డీజీపీ, యాదాద్రి ఆలయ ఈవో గీతారెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది కలిసి సమన్వయంతో పని చేయాలి

**డెంగ్యూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణకు చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్**



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది సిడిపిఓలు, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ టీచర్‌లు, వర్కర్స్‌లు, హెచ్.సి. డాక్టర్‌లు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. పి.హెచ్.సి డాక్టర్ సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తూ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉదయాదిత్య భవన్‌లో వైద్య ఆరోగ్యశాఖ పి.హెచ్.సి డాక్టర్‌లు, అంగన్‌వాడీ సిడిపిఓలు, సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా డెంగ్యూ కేసులు గురించి తెలుసుకున్నారు. డెంగ్యూ వచ్చిన వెంటనే వారికి చికిత్స అందించడమే కాక డెంగ్యూ కేస్ వచ్చిన ఇంటి పరిసరాలలోని 100 గృహాల వరకు డెంగ్యూ నివారణ, దోమల ద్వారా నియంత్రణకు లాంటి లార్వా ఆపరేషన్ స్ప్రేయింగ్, ఫాగింగ్, నీటి నిల్వ లేకుండా స్థానిక పంచాయతీ మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ అంగన్‌వాడీ సిబ్బంది చర్యలు చేపట్టాలని అన్నారు. పిహెచ్‌సిలలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లకు సరఫరా చేసిన డెంగ్యూ రాపిడ్ టెస్ట్ కిట్లు ఉపయోగించాలని, జ్వరం కేసులు వచ్చిన డెంగ్యూ రాపిడ్‌టెస్ట్ కిట్‌తో రక్త పరీక్ష చేయాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణకు ప్రత్యేకంగా 24గంటలు పని చేసేలా ల్యాబ్ ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డయాగ్నస్టిక్ సెంటర్‌లతో సమావేశం ఏర్పాటుచేసి తెలుపాలని అన్నారు. సీజనల్ వ్యాధులు టైఫాయిడ్, డయేరియా, వ్యాధుల నివారణకు అవసరమైన మందుల కిట్ అన్ని పిహెచ్‌సిలలో ఉండాలని అన్నారు. హెల్త్‌వెల్నెస్ సెంటర్‌లు ఉన్న పిహెచ్‌సిలలో ఉన్న ఆయూష్ డాక్టర్‌లు పిహెచ్‌సి డాక్టర్లతో కలిసి పని చేయాలని రోగులను ఓపిలో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఆరోగ్య మహిళా కేంద్రాలలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమ దేశంలో ఎక్కడా లేదని ఆరు నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళాకేంద్రాల మహిళా, ఉద్యోగులు, మహిళలు ఆరోగ్య పరీక్షలు చేసుకునే విధంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్త, ఐకెపి మహిళలు అవగాహన కలిగించాలని అన్నారు. వైద్య కళాశాలలో రెండు ఆపరేషన్ థియేటర్ కొత్తగా రెండు వర్క్ స్టేషన్‌లకు నిధులు మంజూరుచేయాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈసమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కొండల్‌రావు, ప్రభుత్వ జనల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ లచ్చునాయక్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, వయో వృద్ధుల, దివ్యాంగుల శాఖ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# 6న దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 50 స్టేషన్‌ల పునరావృద్ధికి ప్రధానమంత్రి శంకుస్థాపన







**భువనగిరి, ప్రభాతవార్త :** భారతీయ రైల్వేలు ఆధునీకరణ దిశలో భారత ప్రభుత్వ యొక్క నూతన భారతదేశం దిశగా ప్రభుత్వ దృక్పథాన్ని సాకారం చేయడంలో వేగంగా ముందుకు సాగుతున్నాయి. రైల్వే స్టేషన్‌లను ప్రపంచ స్థాయి స్థాపనలుగా తీర్చిదిద్దే పనులు దేశవ్యాప్తంగా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాన్ని తదుపరి స్థాయికి తీసుకెళ్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ 06 ఆగష్టు 2023న దేశవ్యాప్తంగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 508 రైల్వే స్టేషన్‌ల రూ.2,079,29 కోట్ల ఖర్చుతో అభివృద్ధికి శంకుస్థాపన చేయానున్నారు. ఇందులో 50 రైల్వే స్టేషన్‌లు ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని 4 రాష్ట్రాలలో విస్తరించింది. అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏబీఎస్ఎస్) మొదటి దశలో, తెలంగాణ 21 స్టేషన్‌లు, ఆంధ్రప్రదేశ్ 15 స్టేషన్‌లో, మహారాష్ట్రలో 13 స్టేషన్‌లు, కర్ణాటకలో 1 స్టేషన్‌కు కలిపి దాదాపు రూ.2,079,29 కోట్లు రైల్వే మంత్రిత్వ శాఖ రూపొందించిన ఏబీఎస్ఎస్ విధానంలో భాగంగా రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని సాధించాలనే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు, రైల్వే స్టేషన్‌లలో మాస్టర్ ప్లాన్ ప్రకారం పెంచే విధంగా వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది. భారత ప్రభుత్వం ప్రారంభించిన అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద, దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్‌లను ఆత్యాధునిక సౌకర్యాలతో పునఃనిర్మించబడుతున్నాయి.

భారతీయ వైవిధ్యం యొక్క గొప్పతనాన్ని ప్రదర్శిస్తూ ఈ పునఃఅభివృద్ధి చేయబడిన స్టేషన్‌లు నూతన అత్యాధునిక ప్రయాణికుల సౌకర్యాలతో పాటు ప్రస్తుత సౌకార్యలను మెరుగుపరచడంతో పాటు పూర్తి చేయడం జరుగుతుంది. అమృత్ భారత్ స్టేషన్ స్కీం పథకంలో రూపొందింపబడిన ప్రణాళిక ప్రకారం సౌకర్యాలతో అనవసర నిర్మాణాలను తొలగించడం ద్వారా రైల్వే స్టేషన్ సాఫీగా యాక్సెస్, మెరుగైన లైటింగ్, మెరుగైన సర్క్యులేటింగ్ ప్రాంతం, అప్‌గ్రేడ్ చేసిన పార్కింగ్ స్థలం, దివ్యాంగులకు అనుకూలమైన మౌళిక సదుపాయాలు, గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడం ద్వారా పర్యావరణ అనుకూల వంటి సదుపాయాలు స్టేషన్ డిజైన్ లాంటి మొదలైనవి ఉన్నాయి. స్టేషన్‌ను సిటీ సెంటర్స్‌గా అభివృద్ధి చేయడం, నగరం యొక్క రెండు వైపులా ఏకీకరణ, స్టేషన్ భవనాల అభివృద్ధి /పునరాభివృద్ధి చక్కగా రూపొందించబడిన ఆధునిక ప్రయాణికుల సౌకర్యాల ఏర్పాటు, చక్కగా రూపొందించబడిన ట్రాఫిక్ సర్క్యులేషన్ మరియు ఇంటర్ - మోడల్ ఇంటిగ్రేషన్, ప్రయాణికుల మార్గదర్శకత్వం కోసం ఏకరీతి చక్కగా రూపొందించబడిన సంకేతాలు, మాస్టర్ ప్లాన్‌లలో తగిన ఆస్తి అభివృద్ధిని అందించడం, ల్యాండ్ స్కేపింగ్, స్థానిక కళ అండ్ సంస్కృతి, జోన్ పరిధిలో చేపట్టనున్న అమృత్ భారత్ స్టేషన్‌లు రైలు వినియోగదారులకు నూతన అనుభూతిని అందిత్తాయని అన్నారు.

ఆధునిక ఆర్కిటెక్చర్, ప్రపంచ స్థాయి సౌకర్యాలతో అభివృద్ధి చేయబడిన ఈ స్టేషన్‌లను దీర్ఘకాలిక ప్రణాళికపై దృష్టి సారించి నగర కేంద్రాలుగా పనిచేస్తాయని తెలిపారు.

ఈ స్టేషన్‌ల అభివృద్ధి ప్రాధాన్యత కింద చేపట్టిన ఈ పనులు చేపట్టి ప్రతి దశను సకాలంలో పూర్తి చేయడానికి నిశితంగా పర్యవేక్షిస్తారని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ పేర్కొన్నారు.

# రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాలను విస్తృతపరచాలి

**-కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**



**భువనగిరి ప్రభాతవార్త :** జిల్లాలో రెడ్ క్రాస్ కార్యక్రమాలను విస్తృతపరచాలని యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ప్రతినిధి బృందం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రెడ్ క్రాస్ కార్యక్రమాల్లో తను పాల్గొంటానని, కార్యక్రమాలు చేసినప్పుడు తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అట్టడుగు గ్రామీణ పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు అందే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనరసింహారెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ మహేందర్‌రెడ్డి, జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, జిల్లా డైరెక్టర్లు షేక్ హమీద్ పాషా, కే.ప్రభాకర్‌రెడ్డి, రాంబాయ్యమ్మ, ఎస్ఎన్.చారి, రాజిరెడ్డి, మోత్కూరు మండల కార్యదర్శి మెట్టు మంగేష్, ఉపాధ్యక్షుడు ముప్ప వెంకట్‌రెడ్డి, ఆత్మకూరు మండల అధ్యక్షుడు పి.పూర్ణచందర్‌రాజు, జిల్లా యూత్ విభాగం అధ్యక్షులు బీసు మచ్చగిరి, శివ తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్‌లు



**మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 507 మందిలో 14 మందికి జైలు మరియు జరిమానా**

**కౌన్సిలింగ్ ద్వారా మందు బాబులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన**

**మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడితే కఠిన చర్యలు**

**జిల్లా ఎస్పి కె.అపూర్వరావు**

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక సందర్భాలలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న క్రమంలో జిల్లా వ్యాప్తంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరు పరుస్తున్నట్లు జిల్లా యస్‌పి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జులై నెలలో జిల్లా వ్యాప్తంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 507 మంది పట్టుబడగా వీరిని కోర్టులో హాజరు పరచగా 6గురికి ఒక రోజు, ఒక్కరికి రెండు రోజులు, 6గురికి మూడు రోజులు, ఒక్కరికి నాలుగు రోజుల జైలు శిక్ష మరియు జరిమానా వేస్తూ తీర్పు ఇచ్చినట్లు తెలిపారు. మిగిలిన వ్యక్తులకు జరిమానా విధించారని వివరించారు. ఈనెల ఇప్పటి వరకు మొత్తం 1317 డిడి కేసుల నమోదు కాగా రూ. 6,26,706లు జరిమానా విధించారని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత, ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రతి రోజు అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లునిర్వహిస్తామని తెలిపారు. తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల పరిధిలో డ్రంక్ అండ్‌డ్రైవ్ పరీక్షలలో పట్టుబడిన వారందరి రోడ్డు ప్రమాదాల పట్ల ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో అవగాహన కల్పించడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై కౌన్సిలింగ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులకు చర్యలు తప్పవని అన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో, పబ్లిక్ ప్లేస్‌లో మద్యం తాగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.